# సూర్య

17వ వసంతంలోకి

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

శుక్రవారం | 22 డిసెంబరు 2023 | పేజీలు 17


ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కోసం

## పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

**జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించేందు కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభోత్సవ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ప్రారంభ కార్యక్రమం కోసం పిటిసి గ్రౌండ్లో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో క్రీడా నైపుణ్యం కలిగిన యువతను గుర్తించాలని, ప్రతి ఒక్కరికి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున

మిగతా 2లో

సిఎం జగన్‌తోనే

# సంక్షేమ విప్లవం

వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలలో ఎమ్మెల్యే అనంత, జెడ్పి చైర్మన్ గిరిజమ్మ, సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
రాష్ట్ర ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సంక్షేమ విప్లవం కొనసాగుతుందని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ. రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణనాయక్. పేర్కొన్నారు. గురువారం రుద్రంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సాఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణనాయక్ హజరై నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సాఆర్ విగ్రహంను ఆవిష్కరించి సిఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చే శారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి. వైకాపా అధినేత సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలను రుద్రంపేటలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. జగనన్న నిండు నూరేళ్ల ఆరోగ్యంగాను. కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడంజరుగుతుందన్నారు. రాష్ట్రంలో వైస్ జగన్ సిఎం అయిన జీవించడం జరుగుతుందన్నారు. తరువాత రాష్ట్రప్రజలందరు సుఖసంతోషాలతో జీవించడం జరుగు ముఖ్యమంత్రి జగన్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకవస్తుంటే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సైందవుడిలా మారి అడ్డు కోవడం జరుగుతుంద న్నారు. వచ్చే ఎన్నికల్లో బాబుకు ప్రజలు బుద్ధి చెప్పి సిఎం జగన్ను మళ్ళీముఖ్యమంత్రిని చేస్తారన్నారు. జగనన్నపాలనలో రాష్ట్రంలో నిఅర్హులైన వారి అందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందయడం జరుగుతుం దన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆలమూరు

మిగతా 3లో



సంక్షేమ ప్రదాత

## సీఎం జగనన్న

**ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి**

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :**
సీఎం వైస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ప్రదాతగా చిరస్థాయిగా నిలిచిపోతారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. బుక్కరాయసముద్రం మండలం ఎస్ఆర్ఐటి కళాశాలలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేతో పాటు వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఎమ్మెల్సీ శమంతకమణి, మాజీ ఎమ్మెల్యే యామినీ బాల హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..

మిగతా 03



## హంస వాహనంపై శ్రీమణికంఠస్వామి దర్శనం

**ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ :**
మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మ శాస్త అయ్యప్ప స్వామివారి నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా గురు వారం 6వరోజు ప్రత్యేకంగా అలంకరించిన హంస వాహనంపై శ్రీమణికంఠ స్వామి వారిని వడ్డివారి పల్లి, ఎం.కొత్త పల్లి, ఓడిచె రువు తదితర గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనర్థం ఊరేంగింపు నిర్వహించినట్లు ఆలయ నిర్మాణ సంకల్ప కులు పచ్చార్ల ఆంజనే యులు నాయుడు తెలిపారు. మండల కేంద్రం లో ఏవిఎస్ ట్రేడర్స్ సుదర్శన్ రెడ్డి వందలాది మంది భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు రాత్రి పూట అల్పా హారం బిక్ష వడ్డివా రిపల్లి భాస్కర్ స్వామి ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు.

ఆపదలో వున్న వారిని

ఎంతో మందిని

# ఆదుకున్నా

- నాకు నిలువ నీడలేకుండా చేస్తారా ?
- తన గోడు వెళ్ళబోసు కుంటున్న 108 వాహనం



**మడకశిర మేజర్ న్యూస్**
ప్రమాద భారిన పడిన ఎంతో మంది బాదితులను వేళపాళ చూడక సకాలం లో వైద్య చికిత్స నిమిత్తం ఆస్పత్రికి చేర్పించి ఆదుకుంటున్న నాకు నిలువ నీడ లేకుండా చేస్తారా సారు అంటూ 108 వాహనం తన గోడు వెళ్ళ బోసుకుంటోంది. ప్రమాదంలో పడో, ఆపదలో ఇరుక్కోనో, విపత్కర పరిస్థితుల్లో కొన ఊపిరితో కొట్టుకొనే స్థితిలో వుంటూ విలువ కట్టలేని ప్రాణాలు చికిత్స కరువై అనంత వాయువుల్లో కలిసి పోతున్న వైనాన్ని చూసి చలించిపోయిన ఓమానవీయత వాధి మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 108 సేవలను ఉచితంగా అందుబాటులోకి తెచ్చిన విషయం విదితమే. 108 వాహనంను అందుబాటులోకి తెచ్చిన మహానీయుడు మన మధ్య లేకున్నా, ఆపదలో, ప్రమాదం లో వున్నారని సమాచారం అందిందే తడువుగా వేళ ,పాళ చూడకుండా కుయ్ కుయ్ అంటూ సకాలం లో ఆస్పత్రి కి చేర్పించి ఆపద్బాంధవుడిలా పేరు తెచ్చుకున్నా నాకు గౌవరం ఇవ్వాల్సింది పోయి నిలువ నీడ లేకుండా చేయడం భావ్య మా?సారు!

మిగతా 02

## హుసేనాపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండలం పరిధిలోని హుసేనాపురం గ్రామంలో తాడిపత్రి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ జెసి అస్మిత్ రెడ్డి గురువారం పర్యటించారు. మొదట గ్రామంలోకి చేరుకున్న అస్మిత్ రెడ్డి ఇంటింటికి వెళ్ళి, గ్రామ ప్రజలతో

మిగతా 3లో




## వినియోగదారుల చైతన్యమే మోసాలకు అడ్డుకట్ట

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** నగరంలోని స్థానిక లీగల్ మెట్రాలజీ కార్యాలయంలో అసిస్టెంటు కంట్రోలర్, లీగల్ మెట్రాలజీ, అనంతపురం పి . సుధాకర్ నిర్వహణలో జాతీ య వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా జరిగిన అవగాహనా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాయలసీమ జాయింట్ కంట్రోలర్ యం . గోపికృష్ణ రెడ్డి ప్రసంగిస్తూ వినియోగదారుని చైతన్యమే ప్రస్తుతం మోసాలకు అడ్డుకట్ట కాగలదని ఆన్-లైను వ్యాపారాలలో అప్రమత్తత సోదాహరణం గా వివరించారు. మరో అతిథి డిప్యూటీ కంట్రోలరు శ్రీదయాకరరెడ్డి, జిల్లా వినియోగదారుల సంఘం తరపున పి. రవీంద్రనాథరెడ్డి, కంబదూరి షేక్. నబిరసూల్, స్థానిక సమస్యలను సవివరంగా వివరించారు. ఈకార్యక్రమంలోఇన్స్ పెక్టరు మహమ్మద్ గౌస్, వినియోగ సంఘాల కార్యకర్తలు చెన్నప్ప, చల్లాకిషోర్, హాశీనా, మోహన్, అసాదుల్లా పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**గాండ్లపెంట, మేజర్‌న్యూస్:** మండలంలోని టి. పెద్దతండాకు చెందిన రైతు భూక్యా గోపాల్ నాయక్ (54) విద్యుత్ షాక్‌కొట్టడంతో మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకొంది. గ్రామస్తులు, పోలీసులు వివరాల మేరకు.. గోపాల్‌నాయక్ తన వ్యవసాయ బోరుకింద పంట సాగు చేశాడని తెలిపారు. అయితే గురువారం వ్యవసాయ బోరు వద్దకు వెళ్లి స్టార్టర్‌ను ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కొట్టి రైతు మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకొన్న ఎస్ఐ వెంకటనారాయణ సంఘటనా ప్రదేశానికి చేరుకొని, పరిశీలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ఏరియా ఆస్పత్రికి తరలిచారు. ఈ సందర్భంగా మృతి చెందిన గోపాల్ నాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంపై చర్యలు చేపట్టాలన్నారు.



## ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబులను డీఈవో వి.నాగరాజు , సమగ్ర శిక్ష ఏపీసి జె.వర ప్రసాదరావు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠ్యాంశాలను సులువుగా అర్థం చేసుకునేందుకు, డిజిటల్ విద్యను ప్రోత్సహించడం, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్లను పంపిణీ చేస్తుందని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఅనంతపురం డిప్యూటీ శ్రీనివాస రావు, ఎంఈఓ వెంకటస్వామి, విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులు పాల్గొన్నారు.



## సంక్షేమాభివృద్ధి జరగాలంటే సీఎంగా మళ్లీ వైఎస్ జగన్ రావాలి

### ఆహార భద్రత సలహా మండల సభ్యులు గుజ్జర్ లక్ష్మణ్ కుమార్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని వైసీపీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, ఆహార భద్రత సలహా మండలి సభ్యులు గుజ్జల లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం అయ్యప్ప స్వామి పూజ నిర్వహించి ముఖ్యమంత్రి ఆరోగ్యంతో నూరేళ్లు పాటు చల్లగా ఉండాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. సంక్షేమ అభివృద్ధి ప్రజలకు సక్రమంగా అందాలంటే మళ్ళీ జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలన్నారు. అనంతరం అయ్యప్ప పూజలో ప్రత్యేక భజన లు, పాటలు చేపట్టారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో వున్న వారిని ఎంతో మందిని ఆదుకున్నా

మొదటి పేజీ తరువాయి

అంటూ 108 వాహనం కంట కన్నీరు పెడుతూ తన ఆర్థనా దాలు వెళ్ళ బోసు కొంటోంది. ఆ మాహా నుభానుడు బతికి వున్నంత కాలం ఆయన పరిపాలనలో ఎంతో హుందాతనంగా, భాధ్యత విధి నిర్వహణలో నిస్వార్థంగా సేవలు పేద, ధనిక వర్గ భేదాభిప్రాయాలు లేకుండా పనిచే స్తూ వచ్చాను. ఆయన మరణాంతరం కూడా సేవలు కొనసాగిస్తూ వస్తున్నాను. ఆ దయామ యుడి దాయాదాక్షి ణ్యాలతో పట్టణంలోని రోడ్లు భవనాల శాఖా విశ్రాంతి గృహ ఆవరణంలో సుధీర్ఘ కాలం పాటు సేద తీరుతూ విధికే అంకితమై ప్రజల ప్రాణాలు కాపాడుతు వస్తున్న నాకు ఆ శాఖాధికారుల నుండి ఇప్పటి వరకు సహాయ సహకారాలు అందుతూ వచ్చాయి. అయితే ఈ మధ్య కాలంలో కొత్తగా ఆర్ అండ్ బి అధికారి గా భాధ్యతలు తీసుకున్న అధికారికి నా అరుపులు ( సైరన్ ) అంటే గిట్టదట . నీ నుండి నాకు మనస్సాంతి లేదు నీవు కార్యాలయం ఆవరణం నుండి బయటే వుండి నీపనులు చేసుకో అంటూ ఛీత్కరించు కొని నన్ను నిర్ధాక్షిణ్యంగా బయటి గెంటేసి తనకు అనుకూలంగా వున్న వారివి , అనుబంద శాఖా అధికారుల వారి వాహానాలు మాత్రం వుంచు కొంటూ కంపౌండు ప్రధాన గేటు మూయించేస్తుడం నాకు బాదేస్తుంది. దీంతో ఎక్కడ పడితే అక్కడ సేద తీరుతూ ప్రమాద సమాచారం వస్తే అక్కడికి వెళ్ళి బాదితులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి చేర్పించి నిలువ నీడలేక విలవిల లాడు తున్నాను. ఇప్పటి కైనా నాగోడును జిల్లా అధికారులు పట్టించుకొని ఆర్ అండ్ బి కార్యాలయం ఆవరణంలో చోటు కల్పించి ఆదూకొండి దొర అంటూ 108 వాహనం నిసహాయ స్థితిలో మొరపెట్టుకుంటుంది.



## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి

చేపట్టేందుకు ఏర్పాటు చేయాలన్నారు. క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను కల్పించాలన్నారు. ఐదు రకాల క్రీడలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డిఎస్డిఓ నరసింహారెడ్డి, డిఎల్డీవో ఓబులమ్మ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఆయా శాఖల అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## బ్యాంకు మేనేజర్లు అప్రమత్తంగా ఉండాలి

### మేనేజర్లకు పలు సూచనలు చేసిన డిఎస్పీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఇటీవల కాలంలో అనంతపురం టౌన్‌లో బ్యాంకు ఎటిఎంలలో నగదు ను జమ చేసే ప్రయివేట్ సిబ్బంది నగదును వారే దొంగలించి, దొంగతనం జరిగినట్లు నటించడం జరిగింది, ఆ విషయంలో అనంతపురం జిల్లా పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించడం జరిగింది. అందులో భాగంగా అనంతపురం జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణంలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో గుంతకల్ డియస్పీ ఆఫీస్ నందు డియస్పీ నరసింగప్ప సమావేశం నిర్వహించి క్రింది సూచనలు తెలియజేయడం జరిగింది. క్యాష్ మైంటెనెన్సు సిస్టమ్(సిఎంఎస్) లలో కస్టోడియన్ మరియు ఏజెంట్లు గా పనిచేసే వారిని సత్రప్రవర్తన కలిగిన అన్ని అర్హతలు కలిగిన వారినే ఉద్యోగులు గా చేర్చుకోవాలి, అనుమానితులను చేర్చుకోరాదు. ఎటిఎం మరియు డిపాజిట్ మెషిన్ లలో క్యాష్ నింపే వారిని బ్యాంకు షరతులు కచ్చితంగా పాటించాలి. క్యాష్ ట్రాన్స్ పోర్ట్ చేసే వాహనాలకు, ఎటిఎం మరియు బ్యాంకుల వద్ద కచ్చితంగా సిసి కెమెరా లు అమర్చాలి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఇలాంటి జాబ్స్ లోకి తీసుకునే ముందు వారికి ఏమైనా గతంలో నేరచరిత్ర ఉందా అన్నది పోలీసువారితో సర్టిఫై చేయించుకోవాలి. క్యాష్ ను బ్యాంకులు, ప్రయివేట్ చిట్ ఫండ్ లు మరియు ఎటిఎంలు నుండి ఒకచోట నుండి మరొక చోటికి ట్రాన్స్ పోర్ట్ చేసేతప్పుడు కచ్చితంగా ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ను పాటించాలి. గుంతకల్ పట్టణంలో ఎలాంటి నేరాలు జరగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో 2 రక్షక్ వాహనాలు మరియు 5 బ్లూ కొల్ట్ వాహనాలలో సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటూ పెట్రోలింగ్ చేస్తూ ఉంటున్నాము. కావున ఏదైనా నేరం జరిగినా, నేరం సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి తెలియజేయాలి అని తెలిపారు.



## జిల్లా గ్రంథాలయంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా చైర్ పర్సన్ ఎల్ ఎం ఉమా మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రమును అభివృద్ధి పదంలో నడిపించడని మహిళా కార్యకర్తలకు మంచి పదవులు ఇచ్చాడని,మహిళా సాధికారత కోసం ఎన్నో పథకాలు తెచ్చాడ ని, వచ్చే ఎన్ని కల్లో కూడా జగన్ గెలిచి రెండవ సారి గెలవడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ ఎం మోహన్ రెడ్డి , కార్యదర్శి పి. రమ, జిల్లా వై.సి.పి నాయకులు ఎల్‌ఎం విష్ణు వర్ధన్ రెడ్డి, వై.సి.పి జిల్లా అధికార ప్రతినిధి ఎంసి బాలనరసింహారెడ్డి, సతీష్ నారాయణ ఇతర కార్యకర్తలు గ్రంధాలయ సిబ్బంది వి. సుబ్బరత్నమ్మ, కమ్మన్న,రవికుమార్, శ్రీనివాసులు, రామాంజ నేయులు, ప్రతాప్, కృష్ణా, ఆంజనేయులు, జయరామ్, గోవింద, బొజ్జే నాయక్,శంకర్, కాజా, వెంకటేష్, మల్లి కార్జున,కావేరి, తదితరులు గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు.



## నివాళులర్పించిన చెన్నకేశవరెడ్డి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణానికి చెందిన భూసిరెడ్డి బుధవారం అర్ధరాత్రి సమయంలో హార్ట్ స్ట్రోక్ మరణించడం జరిగింది. ఇది తెలుసుకున్న కత్రిమల చెన్నకేశవరెడ్డి భూసిరెడ్డి సొంత గ్రామానికి వెళ్లి నివాళులర్పించి పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా ఉన్నటువంటి భూసిరెడ్డి చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అధైర్య పడకండి మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు జగదీశ్వర్ రెడ్డి, హాస్పిటల్ చైర్మన్ మీసాల రామచంద్ర నాలుగో వార్డ్ ఇంచార్జ ఈశ్వర్ రెడ్డి, అలంపల్లి సూరి తదితరులు సంతాపం తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం



రాయదుర్గం మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాయదుర్గంలో గవర్నమెంట్ హాస్పిటల్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి , జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి మేడం, యువ నాయకుడు కాపు ప్రవీణ్ రెడ్డి రక్తదానం చేశారు. రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు, లీడర్లు వార్డుకౌన్సిలర్లు, జడ్పీటీసీలు ,సర్పంచులు ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, ఇతర నాయకులు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్ పాఠశాలలో జ్ఞానమ్మ వర్ధంతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న సెయింట్ ఆన్స్ పాఠశాలలో జ్ఞానమ్మ 149వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ అనిలా జ్ఞానమ్మ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జ్ఞానమ్మ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు నృత్య, నాటక వేష ఉపన్యాసాలతో ఎంతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,విద్యార్థి తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు డా. బిఆర్ అంబేద్కర్

**: ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి**



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ దళిత నాయకులు, దళిత సంఘాల నాయకుల సమక్షంలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు నిరుపమానం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తూ ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీలకు, అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాల ఎస్సీ సెల్ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ తోనే సంక్షేమ విప్లవం

మొదటి పేజీ తరువాయి

సుబ్బారెడ్డి, జడ్పిటిసి చంద్రకుమార్, ఎంపిటిసి మహబూబ్ బీ సాధిక్ వార్డుసభ్యులు, సరస్వతి. శిరోమణీ,సుభద్రమ్మ, హనుమంతు,జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, రూరల్ కన్వీనర్ హుస్సేన్, వైకాపానాయకులుప్రకాష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి. లక్ష్మినారాయ ణరెడ్డి, నాగిరెడ్డి, రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కుళ్లాయప్ప, మాజీ ఎంపిటిసిరాఘవరెడ్డి, తిరుపతినాయుడు, సంజీవులు, వెంకటరాముడు, నవీన్, వడ్డే సుధాకర్, నాగరాజు, రామ్మూర్తినాయక్, విజయ్, వెంకటేష్ నా యక్, రాజునాయక్.పరందామ, అక్కులప్ప వెంకటేష్, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పంచాయితీ సిబ్బంది. వలంటరీ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రదాత సీఎం జగనన్న

మొదటి పేజీ తరువాయి

జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందేలా చేశారన్నారు. గతంలో నియోజకవర్గంలో నీటి కోసం అనేక ఇబ్బందులు పడ్డామని, జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత శింగనమల చెరువుని లోకలైజేషన్ చేసి ప్రతి చెరువుకు నీటిని అందిస్తున్నామన్నారు. శింగనమలలో 2024లో ఎమ్మెల్యేగా గెలిచి జగనన్నకు బర్త్ డే గిఫ్ట్ గా అందిస్తామన్నారు. **430 మంది రక్త దానం :** రక్తదాన శిబిరానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులు,అభిమానులు దాదాపుగా 430 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు, మండలాల నాయకులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రాయదుర్గం టౌన్ న్యూస్ :**



రాయదుర్గం పట్టణంలో ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద్ రెడ్డి నివాసంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని తన స్వగృహంలో కార్యకర్తలతో వేడుకలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వేడుకలను వైయస్ఆర్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించడం పండుగ వాతావరణ కల్పిస్తుందని తెలిపారు .ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వైసిపి గాలి వీ స్తుందని 2024లో కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన తెలిపారు .అంతేకాకుండా అభివృద్ధి పట్టుదల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నవరత్నాలు తో పాటు మరిన్ని సంక్షేమాలను అభివృద్ధి చేసి ప్రజలకు చేరువయేలా చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. అనంతరం గ్రామస్థాయిలో సచివాలయాలు రైతుభరోసా కేంద్రాలు తోపాటు మరిన్ని సంక్షేమలను అందించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వాన్ని నడిపిన ఘనత ప్రపంచవ్యాప్తంగా ఒక్క జగన్మోహన్ రెడ్డికే సాధ్యమైందని తెలిపారు.అది ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటుగా నాందీ పలికిందన్నారు ..అంతేకాకుండా రాబోయే 2024 సంవత్సరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాయదుర్గంలో వైఎస్ఆర్ జెండా ఎగరవేస్తామని దీమా వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ రాష్ట్ర వైయస్సార్ రైతు విభాగ కార్యదర్శి ఉపేందర్ రెడ్డితోపాటు మున్సిపల్ చైర్మన్ పొరల శిల్ప మరియు కౌన్సిలర్లు పద్మావతి లావణ్య శారదా దేవి మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సోమశేఖర్ రెడ్డి కేశవరెడ్డి నాయకులు నాగేంద్ర తోపాటు దాదాపు 300 మంది వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు . అనంతరం కార్యకర్తలకు తన స్వగృహం లోనే భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## హంద్రీనీవా కాలువ సామర్థ్యం పెంపు పనులు వెంటనే చేపట్టాలి

**నీటిపారుదల శాఖ అధికారులకు జలసాధన సమితి విజ్ఞప్తి**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** హంద్రీనీవా కాలువ సామర్థ్యం పెంపు పనులు వెంటనే చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులకు జలసాధన సమితి ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జన సాధన సమితి జిల్లా అధ్యక్షులు రామ్ కుమార్ మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 3,45,000 ఎకరాల ఆయకట్టు అవసరమయ్యే నీటిని సరఫరా చేయాల్సిన లక్ష్యంతో రూపకల్పన చేయబడిందన్నారు. పూర్తిగా వరద నీటి మీద ఆధారపడ్డ ఈ పథకం వల్ల డిజైన్ లో ఆచరణ సాధ్యముగా లేదన్నారు. వరద సమయములో నీటిని తరలించే విధంగా కాలువలు లేవు, ఎక్కువ రోజులు వరద ప్రవాహం వల్ల నీరు అందుబాటులోకి వచ్చినప్పుడు తరలించిన నీటిని నింపడానికి తగు రిజర్వాయర్లు లేవన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే కాలువ వెడల్పు చేసే పనులకు శ్రీకారం చుట్టారు, కానీ పూర్తిస్థాయిలో పనులు జరగలేదు. 2019 అక్టోబర్ లో ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాలువ సామర్థ్యమును 6300 క్యూసెక్కులకు పెంచడానికి 6182 కోట్ల రూపాయలు కేటాయిస్తూ పరిపాలన అనుమతులు మాత్రమే ఇచ్చారు. నాలుగున్నర సంవత్సరాలలో ప్రధాన కాలువ వెడల్పు చేయడంలో ఎలాంటి ముందడుగు లేదన్నారు. ప్రభుత్వమునకు తగు నివేదికలు పంపించి, పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని, జిల్లాలోనికి వచ్చిన నీటిని సమన్యాయ పద్ధతిలో అన్ని ప్రాంతాలకు, వివక్ష లేకుండా వినియోగించాలని, నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి ని, హంద్రీనీవా ప్రాజెక్టు ఎస్ ఈ దేసే నాయక్ ని కలిసి విన్నవించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి అధ్యక్ష కార్యదర్శులు రామ్ కుమార్, శ్రీనివాసులు, ఓపిడిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, సహాయ కార్యదర్శి జి సి ప్రకాష్, ఆం. ప్ర రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ప్రభాకర్, జిల్లా కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శి కృష్ణ, పట్టణ పేదల సంఘం వీరనారప్ప, పిడిఎస్యు వీరేంద్ర, కేవీపీఎస్ నల్లప్ప, దళిత నాయకులు ఓబుల్ రాజు, సుధాకర్ పాల్గొన్నారు.

## పేదలకు అండగా పోలీస్ శాఖ



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని బుడ్డప్పనగర్ లో నివసిస్తున్న నిరుపేద షికారు కుటుంబాలకు నిత్యావసర సరుకులు మరియు వారి పిల్లలకు రెండు జతల దుస్తులు, రగ్గులు సంయుక్తంగా పంపిణీ చేసిన జిల్లా పోలీసుశాఖ, ఆర్డీటి సంస్థ జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, డీసీఆర్బీ సి.ఐ విశ్వనాథ్ చౌదరి, డిఆర్డీఓ పిడి నరసింహారెడ్డి, ఐసిడిఎస్ పి.డి శ్రీదేవి, మీనాక్షి చారిటబుల్ సంస్థ నిర్వాహకులు కెవిరమణ, షికారి సంఘం నాయకురాలు రాజమ్మ, ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ లక్ష్మణ్ రావు, తదితరులు ఈరోజు స్థానిక బుడ్డప్ప నగర్ కు వెళ్లి ఆర్డీటి సౌజన్యంతో 45 కుటుంబాలకు ఆరు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు... దాతల సహకారంతో 80 మంది పెద్దలు, 65 మంది పిల్లలకు చెరో 2 జతల దుస్తులు, రగ్గులు అందజేశారు.

## హుసేనాపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి

అప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. గ్రామంలోని ప్రజలతో అస్మిత్ మాట్లాడుతూ రానున్నది చంద్రబాబు ప్రభుత్వమే అని, మనందరికీ చంద్రబాబు భరోసా ఉంటుందని, పేదప్రజల కోసం మన నాయకుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయనున్నారని తెలిపారు. అనంతరం హుసేనాపురంలోని టీడీపీ కార్యకర్తలతో సమావేశం అయిన ఆయన వెంకటరాముడు గృహంలో తేనేటి విందు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటయ్యతో కలిసి కార్యకర్తలు రంగనాయకులు, ఉపేంద్ర, శ్రీనివాసులు, మల్లి, శీను, హరి, సాయికుమార్, కుల్లాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీకి అనుగుణంగానే ట్యాబులు పంపిణీ



యాడికి, మేజర్ న్యూస్ : టెక్నాలజీ అనుగుణంగానే ట్యాబులను పంపిణీ చేస్తున్నట్లు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లను మండల వ్యాప్తంగా 1 80 లాప్టాప్ లు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టిన రోజు సందర్భంగా శుభపరిణామం అని బొంబాయి రమేష్ నాయుడు అన్నారు. ఇంటర్నెట్ సౌకర్యం చాలా విషయాలు తెలుసుకోవడం మెరుగైన వారి ప్రతిభను చాటుకోవడం వీలవుతుందన్నారు. ముఖ్యంగా ప్రైవేటు స్కూళ్ల దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కాశప్ప ఎంపీటీసీలు అవుకు రాజు, రామ్మోహనం బాల పెద్ద ఎస్సీ సెల్ కన్వీనర్ పండు శ్రీరాములు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గంలో పోటా పోటీగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు పుట్టపర్తి నియోజకవర్గంలో పోటా పోటీగా నిర్వహించారు. పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మండల కేంద్రమైన కొత్తచెరువుతో పాటు, నల్లమడ, పుట్టపర్తి పట్టణాలలో జరిగిన ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. అదేవిధంగా బుక్కపట్నం, ఓడిసి, అమడగూరు మండలాల పరిధిలో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొని జన్మదిన వేడుకలు నిర్వహించారు. అదే సందర్భంలో పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వచ్చే ఎన్నికలలో టికెట్ ఆశిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి కుమారుడు చక్రధర్ రెడ్డి కొత్తచెరువులో వైయస్సార్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి జగన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి , సమీపంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్న డాక్టర్ దేశాయి నాగేంద్ర కుమార్ రెడ్డి పుట్టపర్తి పట్టణ సమీపంలోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అక్కడే సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను అధికార పార్టీ ఎమ్మెల్యే తో పాటు టికెట్ ఆశిస్తున్న వారు పోటాపోటీగా వేడుకలు జరుపుకోవడం గమనార్హం.

## ఫయాజ్ బాషా ట్రస్ట్ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడపత్రి పట్టణంలోని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం ఫయాజ్ భాషా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు వీరాపురం ఫయాజ్ భాష పట్టణంలోని ఎల్లనూరు రోడ్డు జయనగర్ కాలనీ లో ఉన్న శ్రీ కాశిరెడ్డి నాయన నిత్యానదాన ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆశ్రమ వాసులతో కలిసి కటింగ్ జరపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గురు ప్రసాద్ సేవా ట్రస్ట్ చైర్మన్ ఉమ్మడి గురు ప్రసాద్ రెడ్డి, ఫయాజ్ భాషా ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూలో కారుణ్య నియామకాలు

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురము జేఎన్టీయూ ఇంజినీరింగ్



కళాశాలలో గురువారం పలువురికి కారుణ్య నియామకాలు చేపట్టారు. యూనివర్సిటీలో స్వీపర్ గా పనిచేస్తున్న యస్. ముత్యాలప్ప అకాల మృతి చెందాడని, అందుకు కారణంగా ఎస్. ముత్యాలప్ప కుమారుడైన యస్. మూర్తి ప్రసాద్ కి జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ కారుణ్య నియామక ఉత్తర్వు పత్రాలను అందజేశారు. ఓటిపిఆర్ఐ కళాశాలలో స్వీపర్ గా పనిచేయుచున్న ఎ. సుశీలమ్మ అకాల మరణం చెందగా ఆమె కుమారుడైన ఎ. శివ సాయి కుమార్‌కి టైపిస్టు గా జే.యన్.టి.యూ ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన చేతుల వ తేదిన నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య బి. దుర్గా ప్రసాద్, యూనివర్సిటీ ఏ ఆర్ మురళి మోహన్ రావు పాల్గొన్నారు.

## ప్రయాణికుల మధ్య సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు

### - ఆర్టీసీ కడప రీజినల్ చైర్ పర్సన్ మంజుల ఓబులేసు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికుల నడుమ ఆర్టీసీ కడప రీజినల్ చైర్ పర్సన్ మాల్యవంతం మంజుల ఓబులేష్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కడప రీజియన్ చైర్ పర్సన్ మంజుల మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, నిరుపేదల అభివృద్దే ధ్యేయంగాముఖ్యమంత్రి పాలను కొనసాగిస్తున్నారన్నారు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా ప్రజలకు చేసిన మంచి ఏమీ లేదని, నాలుగున్నరేళ్లలో జగన్ సంక్షేమ పాలన అందించారని తెలిపారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు సంక్షేమ పథకాలు ఆగవని స్పష్టం చేశారు. అనంతరం సీఎం పుట్టిన రోజు పురస్కరించుకుని కేక్ కట్ ప్రయాణికులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సి.నాగేంద్ర, ఎస్.శీనయ్య, కానిస్టేబుల్ వినోద్ పాల్, శాదిక్ వలి, బాషా, వైఎస్సార్ ఉద్యోగులు, ఆర్టీసీ డ్రైవర్లు రామగిరి శీన, ఏఎంకే రెడ్డి, జీకే రెడ్డి, ఈ.రవి, ఎ.ముత్యాలప్ప, కండక్టర్లు రమనప్ప, ఉషారాణి, మాధవి, సమంత, సివమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకాగ్రత చాలా అవసరం

### రాష్ట్ర మహిళా వైద్యుల సంఘం అధ్యక్షురాలు డా.హేమలత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు తమ లక్ష్యాన్ని సాదించే క్రమంలో ఏకాగ్రత చాల అవసరం అని మహిళ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు డా.హేమలత అన్నారు.జనవిజ్ఞానవేదిక నగర కమిటి ఆధ్వర్యంలో గురువారం స్థానిక కొవ్వూరు నగర్ లోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పాఠశాల కరస్పాండెంట్ సుగణాకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి,డా.హేమలత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలంటే ఏకాగ్రతతో కూడిన పఠనం ఇప్పటి నుంచే అలవర్చు కోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రపంచంలో గొప్ప,గొప్ప వాళ్లంత ఈ రకంగా ఎదిగిన వారేనాని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.చదవితో పాటు శాస్త్రీయ దృక్పథం కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని అప్పుడే వెనుకబాటుతనం లేని సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సమత కన్వీనర్ డా.ప్రసూన తెలియజేసారు. బావిభారత పౌరులుగా మీ అందరిపై ఈభాధ్యత ఉందని ఆమె విద్యార్థులను కోరారు. అనంతరం అతిథులు ప్రశ్నపత్రాలను ఆవిష్కరించారు. నగరం మరియు రూరల్ ప్రాంతం నుండి మొత్తం 33 స్కూళ్ల నుండి విద్యార్థులు చెకుముకి మండల స్థాయి పరీక్షలో పాల్గొన్నారని,జెవివి నగర అధ్యక్షుడు రామిరెడ్డి చెకుముకి కన్వీనర్ రామకృష్ణ తెలియజేసారు ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు గాంగే నాయక్, ముత్యాలు, సాకె లక్ష్మినారాయణ, నూరుమహమ్మద్, మన్సూర్, నవీన్ కుమార్, లక్ష్మినారాయణ, షేక్ రిజ్వాన తదితరులు పాల్గొన్నారు

## పామిడి, పెద్దవడగూరు పోలీసు స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### పోలీసు స్టేషన్ ల రికార్డులను పరిశీలించి కీలక కేసులు సమీక్షించిన ఎస్పీ

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** పామిడి, పెద్దవడగూరు పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లలోని రిసెప్షన్, లాకప్, కంప్యూటర్ గది, రైటర్ గది పరిశీలించారు. పోలీసు స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రజలతో గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు స్టేషన్ లలో నిర్వహించే పలు రికార్డులు పరిశీలించి... కీలక కేసులను సమీక్షించారు. రానున్న రోజుల్లో మరింత సమిష్టిగా శ్రమించాలి. గ్రామస్థాయిలో పరిస్థితులను లోతుగా అధ్యయనం చేయాలి. సమస్యలు ఉత్పన్నం కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో సమస్యలకు కారణమయ్యే వారిని గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి. గ్రామాలు ప్రశాంతంగా కొనసాగేలా ప్రజలను సమాయత్తం చేయాలన్నారు. సిబ్బంది పని తీరు,



వారి సమస్యలుపై ఆరా తీశారు. కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వర్తించాలన్నారు. వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని, సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పోలీసు స్టేషన్ ల పరిధిలోని గ్రామాలలో మహిళా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సైబర్ నేరాలు, దిశా యాప్, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, వంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు. అంతేగాక ఎప్పటికప్పుడు గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తున్న వారి వివరాలను వెంటనే అధికారులకు దృష్టికి తీసుకురావాలని సూచించారు . రోడ్డు ప్రమాదాల నియంత్రణ, దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

## అనంతలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి,



జనహృదయ నేత వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి జన్మదిన వేడుకలు అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. ప్రజాప్రతి నిధులు, వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున కేక్ కటింగ్ చేసి సీఎం జగన్‌కు బర్త్‌డే విషెస్ తెలియజేశారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సర్వజనా స్పత్రిలో పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. నాయక్‌నగర్‌లో పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆయా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తమ ఇంట్లో బిడ్డ పుట్టిన రోజును ఎలా జరుపుకుంటారో అదే తరహాలో జగన్ జన్మదిన వేడుకలను ఊరూవాడా జరుపుకుంటున్నారని అనంత తెలిపారు. పార్టీ శ్రేణులు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని చెప్పారు. గొప్ప పరిపాలనా దక్షుడిగా, పేదల పక్షపాతిగా సీఎం జగన్ పేరు సంపాదించుకున్నారని తెలిపారు. ప్రజాకర్షక పథకాలతో ముందుకు సాగుతున్న వైఎస్ జగన్‌కు ఆ దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.



## ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రతి ఇంటికి సక్రమంగా సరుకులు పంపిణీ జరగాలి

### జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా ప్రతి ఇంటికి సక్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ జరగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని ఐదవ రోడ్డులో ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా ఏఈ పీడీఎస్ యాప్ ద్వారా వాలంటీర్లు చేసే డెజిగ్నేటెడ్ ప్రాంతాల అప్డేట్ విషయమై జాయింట్ కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా అన్ని సరుకులు ప్రజలకు సక్రమంగా అందాలని, ఇందులో భాగంగా మరింత పటిష్టంగా వాలంటీర్ల వ్యవస్థను ఇందులో భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దీని ద్వారా లోపాలు లేకుండా ఇంటింటికి సరుకులు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఏఈ పీడీ యాప్ ద్వారా డెజిగ్నేటెడ్ ప్రాంతాలను జిల్లాలోని అందరు వాలంటీర్స్ ఆన్లైన్ రెండు రోజుల్లోగా నమోదు చేయాలని, తద్వారా జనవరి 2024 ఒకటవ తేదీ నుంచి ఎండియూ వాహనాలు షెడ్యూల్ ప్రకారం సంబంధిత లొకేషన్ లోకి వెళ్లి ఇంటింటికి నిత్యావసరాల పంపిణీ సక్రమంగా జరిగేలా సంబంధిత వాలంటీర్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శోభారాణి, తహసిల్దార్ బాలకిషన్, సిఎస్డిటి దుర్గాప్రసాద్, సచివాలయం వీఆర్వో, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కై చర్యలు

## జిల్లా ఎస్పీ మాధవరెడ్డి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధం, రానున్న ఎన్నికలలో ఎటువంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా వంటి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి నట్లు జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వ హించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కేసుల నమోదు, ప్రత్యేక కేసుల పురోగతి, సిబ్బంది పనితీరు పరిశీలించడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో సమస్యా త్మక, ఫ్యాక్షన్ గ్రామాల పైన ప్రత్యేక దృష్టి సారించడం జరిగిం దని తెలిపారు. గ్రామాలలో అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా రౌడీ షీటర్లు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వారి పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న శాంతి భద్రతల సమస్యలు పరిష్కరించడం వారికి భరోసా కల్పించడం వారితో సత్సంబం ధాలు కొనసాగిం చడానికి గ్రామాలలో ఎటువంటి వివాదాలు ఘర్షణలు నెలకొన కుండా తక్షణమే వారి సమస్యలు పరిష్క రించడానికి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్ట నున్నట్లు ఆయన తెలిపారు. అలాగే అసాంఘిక కార్యక లాపాలు, మద్యం తయారీ విక్రయాలు, జూద నిర్వహణ, మహిళలు ఎదుర్కొనే గృహింస, అసాంఘిక కార్యకలాపాల పైన ప్రజలకు నష్టం కలిగించే విషయా లపైన, శాంతి భద్రతల పరిరక్షణ వంటి వాటిపై ప్రజలలో అవేర్నెస్ కల్పించడానికి , ప్రజలతో సత్సంబం ధాలు ఏర్పాటు వంటి వాటిపై ప్రతిరోజూ అవగాహన కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కల్పించిన, అసాంఘిక కార్యక లాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ యతీంద్ర, శ్రీనివాసు లు, ఎస్సై వంశీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత చదువుతో ఉన్నతస్థాయి: జెడ్పిటిసి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అన్ని సంపదలకన్నా విద్యాసంపద గొప్పద ని, ప్రతి విద్యార్థి ఉన్నత చదువుల ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోగలరని ,ఆశ యంతో రాష్ట్ర ప్రభు త్వం విద్యారంగ అభి వృద్ధికి ప్రత్యేక ప్రాధా న్యత కల్పిస్తుందని, దీనిలో భాగంగానే వేలాది రూపాయలు విలువచేసే ట్యాబు లను విద్యార్థులకు అందించినట్లు జడ్పిటిసి తిరుమల సేవే నాయక్ పేర్కొ న్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ బాలి కోన్నత పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భం గా ట్యాబ్ లను పంపి ణీ చేశారు. ప్రస్తుత కాలంలో డాక్టర్ అబ్దుల్ కలాం, ద్రౌపది ముర్మా వంటి సామాన్య పేద కుటుంబానికి చెంది నవారు తమ మేధా శక్తి, ఉన్నత చదువుల ద్వారా దేశ అత్యున్నత పదవులు పొందడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక లక్ష్యా న్ని నిర్దేశించుకుని వాటి సాధన కోసం, ఉన్నత విద్య సాధించడమే ధ్యేయంగా కృషి చేయాలని మండల కన్వీనర్ సివి నారా యణరెడ్డి కోరారు. ప్రతి నిరుపేదకు నాణ్యమైన ఉచిత విద్య అందించ డానికి, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమం కింద ఆధునిక సాంకేతిక, మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ బడులలో 8వ తరగతి చదువు తున్న విద్యార్థులం దరికీ ట్యాబులు అందివ్వడం జరిగిందన్నారు, స్థానిక పాలికోన్నత పాఠశాల విద్యార్థులకు, కేజీబీవీ విద్యార్థులకు, దొరికిల్లు ఉప్పలపాడు, మద్దన్నగారిపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం సుమారు 170 ట్యాబులను అందించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవ రోజు కొనసాగిన అంగన్వాడి కార్యకర్తల నిరసన

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ఓడిసి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందు పదో వ రోజు సమ్మెలో భాగంగా అంగన్వాడీ కార్మికులు గడ్డి తింటూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనా రాయణ మాట్లాడు తూ అంగన్వాడీ కార్మి కులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలి, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి గ్రాడిటీ. సౌకర్యం కల్పించా లి, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి మెయిన్ వర్కర్ తో పాటు జీతం ఇవ్వాలి, ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలి, ఆయాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ టియు మండల అధ్యక్షులు కుల్లాయ ప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు ,అంగన్వాడీ యూనియన్ లీడర్లు రంగమ్మ, ఆశీర్వదమ్మ, వరలక్ష్మి, మణి మాల,కిష్టమ్మ, వరలక్ష్మి, ఆశీర్వా దమ్మ, పద్మావ తమ్మ, లక్ష్మీదేవి, కిష్టమ్మ, పద్మావతి, అశ్వనమ్మ, తులసమ్మ, మినీ వర్కర్లు కమలమ్మ, శశికళ కుమారి, తదితరులు అంగ న్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.



# జగనన్న జన్మదిన కానుక

## పేదలకు 2000 ఇంటి పట్టాల పంపిణీ - ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి

**కదిరి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ పరిధి లోని, కుట్టాగుళ్ల, మూర్తిపల్లి, బైపాస్ రోడ్డు జగనన్న లేఅ వుట్ ల వద్ద గురు వారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన సందర్భంగా దాదాపు 2వేలు ఇంటి పట్టా లను, రేషన్ కార్డు కలిగి ఉండి అర్హత కలిగిన పేదలకు కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి పంపిణీ చేశారు. మొదట ఎమ్మెల్యే సిద్ధారెడ్డి కేక్ కట్ చేసి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి పేదల సొంతింటి కల నెరవే ర్చాలన్న ఉద్దేశంతో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసి లక్షల ఇంటి స్థలాలను అంద జేయడమే కాకుండా ఇంటి నిర్మాణాన్ని కూడా చేపట్టడం జరిగిందన్నారు. గతం లో ఎన్నడూ లేని ఇటు వంటి విధంగా లక్షల ఇంటి నిర్మాణాలను చేపట్టి పేదలకు అందజేశారన్నారు. కదిరి మున్సిపల్ పరిధిలో ఇప్పటికే 4000 మందికి పైగా అర్హత కలిగిన పేదలకు ఇంటి పట్టాలను అంద జేయడంతో పాటు గృహ నిర్మాణాలను కూడా మంజూరు చేయడం జరిగింద న్నారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా కేవలం మున్సిపల్ పరిధిలోనే 2000 కు పైగా ఇంటి పట్టాలను పేదలకు అందజే యడం జరుగుతు న్నన్నారు. ఇంటి పట్టాలను అందజే యడంతో పాటు ఆ స్థలం పై సంపూర్ణ హక్కులు కలిగించి,



అపత్కర సమయంలో వారు ఆ స్థలాన్ని విక్రయించే వెసులు బాటు కూడా జగనన్న ప్రభుత్వం కల్పించిం దని తెలియజేశారు. గతం లో ఏ ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున పేదల పక్షాన నిలబడిన దాఖలాలు లేవన్నారు. పేదల పక్షపాతి ప్రజా నాయ కుడు జగన్మోహన్ రెడ్డి కి రాష్ట్ర ప్రజలందరి తరపున జన్మదిన శు భాకాంక్షలు తెలియ జేస్తూ.. ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని, వారికి మన అందరి అండదండలు అందిం చాలని వచ్చే 2024 ఎన్నికల్లో వారి లక్ష్య మైన 175 స్థానాలు కైవసం చేసుకునేం దుకు అందరి సహ కారం కావాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, వైసీపీ నాయకులు, కౌన్సిలర్లు పరికి సాదిక్, ప్రణీత్ కుమార్ రెడ్డి, గోపాలకృష్ణ , కొలిమి జిలాన్ , వెంకట రంగారెడ్డి , కృపాకర్ రెడ్డి, కే షబ్బీర్, మహమ్మద్ ఆవుల స్వామి, ఫయాజ్ , కాసిం, అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇ -పంట నమోదు వేగవంతం చేయాలి.. ఏడిఏ



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని కటారుపల్లి గ్రామంలో గురువారం ఇ-పంట కార్యక్రమంను కదిరి ఏ డి ఏ సత్యనా రాయణ, వ్యవసాయ అధికారిని లక్ష్మీ ప్రియ పరిశీలించారు. ప్రస్తుతం డివిజన్ పరిధిలో 14305 ఎకరాల్లో పంట సాగు విస్తీర్ణం జరిగిందని, అయితే 4289 ఎకరా ల్లో ఇ -పంట నమోదు జరిగింది. రైతులు తాము సాగు చేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలను రైతు భరో సా కేంద్రాలలో వ్యవ సాయ సహాయకుల ద్వారా ఇ -పంట నమోదు చేసుకోవా లని రైతులకు ఏడీఏ సూచించారు. ఆర్ బి కేల సిబ్బంది చేస్తున్నఇ-పంట యాప్ పని తీరును పరిశీలిం చారు. ఈ కార్యక్ర మంలో రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాత బాలాజీ విద్యార్థులు ప్రతిభ

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల స్థాయిలో నిర్వహించిన చెకు ముకి టాలెంట్ టెస్ట్ లో పాత బాలాజీ విద్యా ర్థులు మరో సారి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ స్వర్ణ లత పేర్కొన్నారు. నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలు ప్రభుత్వ పాఠశాలల తరపున రామాపురం బాలయోగి గురుకుల విద్యార్థినులు ఎంపి క కావడం, అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల తరపున నల్లమాడ పాత బాలాజీ పాఠ శాల విద్యార్థినిలు, విద్యార్థులు ఎంపికై నట్లు నిర్వాహకులు తెలిపారు. పాత బాలాజీ పాఠశాల విద్యార్థులు జస్వంత్, విష్ణు ప్రియ, కే.ఎన్ పూనం, జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులను అభినందించారు.



# యువగళం సక్సెస్‌తో వైకాపాలో ఓటమి భయం



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువ గళం సక్సెస్ తో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఓటమి భయం నెలకొన్నదని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికలలో తెలుగుదేశం-జనసేన మహా కలయికతో ఆంధ్రప్రదేశ్ లో 160 కి పైగా అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాలు గెలుస్తుందన్నారు. రాబోవు ఎన్నికలు జగన్ అహంకారానికి ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరిగే సమరం అన్నారు. లోకేష్ చేపట్టిన పాదయాత్ర విజయవంతంతో తాడేపల్లి లోని జగన్ శిబిరంలో ఆందోళన ప్రారంభమైంది అన్నారు. తెలుగుదేశం జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం ద్వారా మహిళలకు వెన్నుదన్నుగా నిలిచే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక రెడ్స్ కార్యాల యంలో గురువారం వినియోగ దారుల హక్కులపై అవ గాహన సదస్సు నిర్వ హించారు. ఈ సమావే శన్ని ఉద్దేశించి రెడ్స్ డైరెక్టర్ భానుజా మా ట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 2019లో రావడం జరిగింది. ఈ చట్టంలో వియోగదారులకు కొన్ని హక్కులు కల్పిం చారు. ముఖ్యంగా నష్టపరి హారం పొందేహక్కు ఒక వస్తువు కొన్నప్పుడు అది నాన్యత లేకపోతే వినియోగదారుల కోర్టు నందు కేసు వేయవచ్చనీ, రైతులు విత్తనం కొన్నప్పుడు బిల్ తీసుకోవాలి, బిల్ నందు బ్యాచ్ నెంబర్ ట్యాగ్ నెంబర్ విత్తనం పేరు ఉండే టట్లు బిల్ తీసుకొంటే పంట రాక పోతే వినియోగ దారుల ఫోరమ్ నందు కేసు వేసి నష్ట పరిహారం పొందవచ్చు న్నారు. ఈ సమావేశం నందు రెడ్స్ కోర్డినేటర్ ఎల్లప్ప, శ్రీనివాసులు, మహిళా రైతు ఉత్పత్తి దారుల సంగం అధ్యక్షు రాలు నాగేశ్వరమ్మ, కార్యదర్శి జయసుధ, 70 మంది రైతులు పాల్గొన్నారు.



# ప్రజల అభ్యున్నతే జగనన్న లక్ష్యం : ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని షరాఫ్ నారాయణరావు స్ట్రీట్ వార్డు సచివాలయం పరిధిలో గురువారం నిర్వహిం చిన ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందు కు కావాలంటే కార్యక్ర మం లో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్య క్రమాలు చేపట్టార న్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా వివక్షతకు తావు లేకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తున్నామన్నారు. జగనన్న చేసిన మంచిని గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పు డు ప్రజలకు ఏ విధంగా మోసం చేశారో ప్రజలకు తెలియజేసేం దుకు, ప్రతి గడపను మరోమారు సందర్శిం చేందుకు జగనన్న ఇచ్చిన అవకా శాన్ని సద్వినియోగం చేసు కోని ప్రజల్లోకి వెళ్లాల న్నారు. తద్వారా జగనన్న కు ప్రజా మద్దతును సేకరిం చాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# 5న ఓటరు జాబితా విడుదల చేస్తాం - ఆర్డీవో

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్నికల రానున్న తరుణంలో జనవరి 5వ తేదీన ఓటర్ జాబితా ప్రకటనను విడుదల చేస్తామని ఆర్డిఓ రమేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల నమోదు విషయంలో వారు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలు ఫిర్యాదులను వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆర్డీవో దృష్టికి తీసుకొని వచ్చారు. స్పందించిన ఆర్టీవో మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుకు పారదర్శకతో కూడిన విచారణ చేపట్టి న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. డిసెంబర్ 9వ తేదీ వరకు వచ్చిన ప్రతి క్లైమ్ పై విచారణ జరిపి అన్ని పూర్తి చేశామని తెలిపారు. తదుపరి ఆన్లైన్లో వచ్చిన ప్రతి క్లైములు నిరంతరంగా విచారణ ద్వారా పూర్తి చేస్తామని తెలిపారు. ఎక్కడ ఎటువంటి తప్పిదాలు లేకుండా ఇప్పటికే బీఎల్ఓ లను హెచ్చరించడం జరిగిందని, సూపర్వైజర్లు సంబంధిత అధికారులు ఆకస్మిక తనిఖీలు కూడా



నిర్వహించాలన్న ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఫారం- 6,7,8 లపై అతి జాగ్రత్తగా పారదర్శకతో పని చేయడం జరుగుతుందని, అర్హత గల వారందరికీ కూడా ఓటు హక్కు కల్పించేలా గట్టి చర్యలు చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ యుగేశ్వరీ దేవి, ఉప తహశీల్దార్ అంపయ్య, వైయస్సార్, బిజెపి, టిడిపి, సిపిఎం,సిపిఐ, జనసేన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సానేవారిపల్లిలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

**- వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన శ్రీనాథ్ గౌడ్**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సానివారిపల్లి గ్రామం లో వైకాపా నాయకుడు శ్రీనాథ్ గౌడ ఆధ్వర్యం లో రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక లను ఘనంగా నిర్వహించారు. వృద్ధు లకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రం లోని వెనుకబడిన అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి, వారి జీవన ప్రమాణాల పెంపు, వారికి ఆర్థిక భరోసా కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున సామాజిక పింఛన్లు అందిస్తు న్నారని, జనవరి మాసం నుండి సామా జిక పింఛన్లు 3000 రూపాయలకు పెంచడం అభినం దనీయమన్నారు. తద్వారా నిరుపేదలు కు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. నిరుపేదల సంక్షేమానికి పెద్ద ఎత్తున కృషి చేస్తున్న జగన్మోహన్ రెడ్డి నిరుపేదల గుండె ల్లో చిరస్థాయిగా నిలిచి పోతారన్నారు. సంక్షేమం తో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ సంద ర్భంగా భారీ కేకు కట్ చేసి ప్రజలకు పంపిణీ చేసి



వృద్ధులకు దుప్ప ట్లు అందించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సాంబ శివారెడ్డి, కేశవరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చెన్నకేశవులు, మల్లికార్జున, మాజీ సర్పంచ్ వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్సార్సిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన 51వ జన్మదిన సందర్భంగా గుమ్మయ్యగారిపల్లి క్రాస్లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి కేకును కట్ చేయడం జరిగింది. వైఎస్సార్ అమర్ హై, జగన్మోహన్రెడ్డి జిందాబాద్ అని నినాదాలు ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తు ప్రజా సంక్షేమమే తన ధ్యేయంగా పాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం మన అదృష్టమని, దేవుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు. ప్రజలు 2024లో కూడా ఆయనను ముఖ్యమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీల నరసింహమూర్తి, జడ్పిటిసి పాలే జయరాంనాయక్, స్థానిక సర్పంచ్ సరోజిని నాగేనాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్రెడ్డి, మండల అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ అధ్యక్షుడు ధనుంజయరెడ్డి, జిల్లా కోఆప్షన్ మెంబర్ డా. బాషా, సర్పంచులు అశ్వర్థరెడ్డి, గంగాధర్, గంగంపల్లి నాగభూషన్రెడ్డి, సింగల్విండో ప్రసిడెంటు శంకర్రెడ్డితో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ చేనేత రాష్ట్ర అధ్యక్షుని నియామకం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చేనేత అధ్యక్షునిగా రంగన అశ్వత్త నారాయణ ను ఎంపిక చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి వివిధ సేవలు చేస్తూ పట్టణంలో గుర్తింపు పొందడం జరిగింది. శాసనసభ ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ధర్మవరం పట్టణంలో ప్రముఖ చేనేత వ్యాపారవేత్తగా, పట్టణ ప్రజల యందు కూడా మంచి గుర్తింపు ఉంది. నియోజకవర్గంలోని సమస్యలను తెలుసుకుంటూ తనవంతుగా అధిష్టానానికి సమస్యలు తెలుపుతూ పరిష్కరించడంలో మంచి కీలక పాత్ర వహించారు. అనంతరం రంగనాథ నారాయణ



మాట్లాడుతూ రాష్ట్ర చేనేత అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరా రెడ్డికి, పిసిసి అధ్యక్షులు రుద్రరాజుకు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాయలసీమ ఇంచార్జ్ జంగా గౌతం, మాజీ పిసిసి అధ్యక్షులు శైలజ నాథ్, పిసిసి ఉపాధ్యక్షులు కోటా సత్యనారాయణ, కేటి శ్రీధర్ కు, జిల్లా నాయకులకు, కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. నా వంతుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్యలను పరిష్కరించుటలో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

# గోరంట్ల పంచాయతీ మేస్త్రీ మృతి

**-ఆర్థిక సాయం చేసిన సర్పంచ్ సరోజ నాగే నాయక్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల గ్రామపంచాయతీలో మేస్త్రి గా పనిచేస్తున్న మేదర ఈశ్వరప్ప ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ సరోజ నాగే నాయక్ మేదర ఈశ్వరప్ప కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఈశ్వరప్ప మృతికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజారెడ్డి, వార్డు సభ్యులు, మేదర శంకర్, రంగారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, తులసి కుమార్, జొన్న ఆంజనేయులు, భాస్కర్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**రామగిరి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం రామగిరి మండలంలోని నసనకోట ఉన్నత పాఠ శాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్సిల్లు పెన్నులు మరియు మిఠా యిలు పంపిణీ చేయడం జరిగింది. వైయస్సార్ సిపి



నాయకులు రామాంజనేయులు మరియు ఓబులేసు ఆధ్వర్యంలో పిల్లలకు అవి పంపిణీ చేయడం, అది కూడా జగనన్న నాడు నేడు ద్వార తీర్చిదిద్దిన ప్రభుత్వ పాఠశాలలో పిల్లల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని వారు తెలిపారు.

# చెకుముకి పోటీలలో నసనకోట విద్యార్థులు ఎంపిక

**-విద్యార్థులను అభినందించిన ఎంఈఓ శ్రీనివాసులు ప్రిన్సిపాల్ అమీనా**



**రామగిరి మేజర్ న్యూస్ :** గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నిర్వహించే చెకుముకి టాలెంట్ పరీక్షను గురువారం మండల్ లెవల్ లో రామగిరి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఇందులో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు హాజరు కావడం జరిగింది. మండల్ లెవెల్ చెకుముకి టాలెంట్ టెస్ట్ లో నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు. ఈ జట్టు జిల్లా స్థాయిలో జరిగే కాంపిటీషన్లో పాల్గొనడం జరుగుతుందని వారు తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపిక కాబడిన నసనకోట విద్యార్థులను ఎంఈఓ శ్రీనివాసులు నసనకోట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అమీనా, అభినందించారు. ఈ కార్యక్రమంలో నసనకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మురళి సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం చోలే మర్రి గ్రామంలో వైయస్సార్సీపీ నాయకుడు ఉప్పర వెంకటే శులు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు, సత్య సాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ, మరియు స్థానిక వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

# సానిపాల్లి పాఠశాలలో ట్యాబ్స్ పంపిణీ



**రొద్దం, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సానిపల్లీ పాటశాల నందు గ్రామ సర్పంచ్ పరమేష్, ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శంకర్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, పాటశాల సిబ్బంది నారాయణ స్వామి, జయమ్మ, లక్ష్మి నరసమ్మ, మోహన్ రెడ్డి, కృష్ణా నాయక్, సత్యమయ్య, లక్ష్మి నారాయణ, మహబూబ్ బాషా, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మదరసాలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కదిరి,మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని ఎంపీడీవో కార్యాలయం వద్దనున్న దారుల్ ఉలుం సక్రియా మదరసా లో గురువారం జననేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు డాక్టర్ బత్తల వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంద ర్భంగా మదరసా లో కేక్ కట్ చేసి పిల్లలకు పంచిపెట్టారు. అనంతరం పిల్లలం దరికీ దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి దాత వైఎస్ఆర్సిపి బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ సహకారంతో పంచడం జరిగిందని పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మం లో పట్టణ మాజీ అధ్యక్షులు బహావు ద్దీన్ , లోకేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రెడ్డి, డైరెక్టర్ వైఎస్ఆర్సిపి నాయ కులు ఆర్ఎంఎస్ గౌస్, ముబారక్, పవన్ కుమార్ రెడ్డి, బాబ్జాన్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు .

## కొక్కంటి హై స్కూల్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎంపీపీ



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొక్కంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థు లకు ట్యాబ్ లు ఎంపీపీ వైవి కౌసల్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎంపీపీ మాట్లా డుతూ జగనన్న పుట్టిన రోజున పిల్లల కు జ్ఞాన సంపద మరిం త పెంచుకునే విధంగా ట్యాబ్ లు పంపిణీ చేస్తున్నారన్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థులకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి బర్త్ డే గిఫ్ట్ గా ఇస్తున్నారన్నారు. రిటర్న్ గిఫ్టుగా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ముఖ్యమంత్రి ఇవ్వాలన్నారు. పిల్లల కు మంచి చదువులు చదివించి గ్లోబల్ లీడర్లుగా తయారు చేయాలని లక్ష్యంగా ముఖ్యమంత్రి రంగాలకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థులు సద్వినియం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన జాయింట్ కలెక్టర్‌ని కలిసిన తహాశీల్దార్

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా అభిషేక్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. సందర్భంగా నల్లమాడ తహసిల్దార్ దేవేందర్ నాయక్ గురువారం కలిసి పుష్ప గుచ్చం అందచేసి శుభాకాం క్షలు తెలియజేశారు.

## పేద మహిళలకు చీరల పంపిణీ



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గురు వారం నల్లమాడ లో వైసీపీ నాయకులు టీడీ కృష్ణ సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో నల్ల మాడ ఎస్సీ కాలనీ, పెమన కుంటపల్లి తండా, అరవాండ్లపల్లి కుటాలపల్లి తాండ, కుటాలపల్లి ఎస్సీ కాలనీ, చెరువు వాండ్లపల్లి, ఎద్దుల వాండ్లపల్లి తాండ , కాలనీలలో ముఖ్య మంత్రి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ని యువ నాయ కుడు కృష్ణ సుమన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మ దిన సందర్భంగా ప్రతి ఏడాది క్రమం తప్ప కుండా జన్మదిన వేడుక లు నిర్వహించ డంతోపాటు తనకు ఉన్నంతలో పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందన్నారు. ఇవే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వ హించి సీఎం జగన్ ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత బాయి, టిడి సోదరులు రఘునాథ్ రెడ్డి , టీడీ కేశవరెడ్డి, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, నరసింహారెడ్డి, పాత బాలాజీ అధినేత పోలే వెంకటరెడ్డి, సుధాకర్ రెడ్డి, చిన్నాదేవి, ఎంపిటిసి శివారెడ్డి, మహమ్మద్ రఫీ, ప్రకాష్, గణేష్ , లక్ష్మీనారాయణ, నరసింహులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి



**అగళి మేజర్ న్యూస్:** అగళి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో అగళి హై స్కూల్ కు 45, రాగే లింగనపల్లి పాఠశాలకు 14, ఇరిగేపల్లి పాఠశాలకు 21, మధు డి పాఠశాలకు 74, హల్లికేర పాఠశాలకు 16 మొత్తం 170 ట్యాబ్ లను విద్యార్థులకు పంపిణీ చేసినట్లు ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా 8వ తరగతి విద్యార్థులకు బైజూస్ ట్యాబ్ లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కామరాజు మాట్లాడుతూ ట్యాబ్ లను అందించి కార్పోరేట్ సంస్థలకు దీటుగా విద్యను అందిస్తున్నారన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని జగన్మోహన్ రెడ్డి విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు నూతన టెక్నాలజీతో విద్యను అభ్యసించడానికి ఈ ట్యాబ్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వరదరాజులు ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు ఎంపీపీ కామరాజు వైస్ ఎంపీపీ హేమంత్ రాజు కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ కో ఆప్షన్ నసీర్ సాబ్ జయ రామప్ప సర్పంచులు కృష్ణ,నట రాజ్, వెంకటస్వామి,రామకృష్ణప్ప, ఎంపీటీసీలు సతీష్ బసవరాజు పాల్గొన్నారు.

## జనం గుండెల్లో నిలిచిన జగన్మోహన్ రెడ్డికి జన్మదిన వేడుకలు



**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళి లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు గురువారం నవరత్నాల నిర్మాత, సంక్షేమ ఫలాలను ప్రతి గడపకు చేరవేస్తున్న జనం మెచ్చిన నాయకుడు సంక్షేమ రథసారథి జగనన్నకి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వైయస్సార్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకొని టపాకాయలు పేల్చారు అనంతరం ఎంపీపీ కామరాజు కేకును కట్ చేశారు. జై జగన్ జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పలు నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇరిగేపల్లి విశ్రాంత ఇంజనీర్ శివలింగప్ప మాట్లాడుతూ ప్రతి పేదవాడి భవిష్యత్తు బాగుండాలంటే జగనే మళ్ళీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. ఎన్నికలకు మరో మూడు నెలలు మాత్రమే సమయం ఉండడం వల్ల ప్రతి ఒక్కరూ ఒక సైనికుడిలా పనిచేసి ఆంధ్రప్రదేశ్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్,జెసిఎస్ కన్వీనర్లు మహేంద్ర శివన్న, హర్షవర్ధన్,సర్పంచ్ శివకుమార్, విశ్రాంత ఇంజనీర్ శివలింగప్ప, ఎంపీపీ కామరాజు, వైస్ ఎంపీపీ హేమంతరాజు, జయరామప్ప, డీలర్ ప్రెసిడెంట్ కాంతరాజు, పాపన్న, సర్పంచులు కృష్ణ, నటరాజ్, వెంకటస్వామి రామకృష్ణప్ప, ఎంపీటీసీలు సతీష్, బసవరాజు, నసీర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంగన్ వాడీల సమ్మె

### - మద్దతునిచ్చిన సిపిఐ, సిపిఎం పార్టీలు



**తనకల్లు, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నెరవేర్చి మా బతు కులకు భరోసా కల్పి ం చాలని అంగ న్వాడీలు పదవరోజు సమ్మె కొన సాగించారు. మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో మానవ హారం గా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ, సిపిఎం పార్టీలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ మా న్యాయపరమైన కోర్కెలు తీర్చి కనీస వేతనంరూ. 26 వేల రూపాయలకు పెంచి ఉద్యోగ భద్రతతో పాటు పింఛన్ సౌకర్యం కల్పించాల న్నారు. ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాల కు పెంచి గ్రాడ్యుటీ అమలు చేయాలన్నారు. మారు తున్న కాల పరిస్థితు లకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను మాకు వర్తింపజే యాలన్నారు. అధిక ధరలు పిల్లల చదువు లు కుటుంబ పోషణ తదితర కార్యక్రమా లతో సతమత మవుతున్నా మని, ప్రభుత్వం చేపడు తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమంలో భాగ స్వాములమై గర్భవ తులు బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు తదితరుల కు తగిన న్యాయం చేకూరుస్తున్నామని ఇప్పటికైనా మమ్ము లను అర్థం చేసుకొని మా డిమాండ్లకు సానుకూలంగా స్పందించి పరిష్కరిం చేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ రెడ్డప్ప, సిపిఎం కన్వీనర్ శివన్న, వివి రమణ, ఒంటెద్దు వేమన్నతో పాటు అంగన్వాడి ఆయాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండల కేంద్రంలో వైయస్సార్ కు డలి నందు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనం గా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తండ్రిగారైన దుద్దుకుంట వెంకట్రాం రెడ్డి గారి ఆధ్వర్యంలో జడ్పిటిసి ఎంపిటిసి ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా పేలుస్తూ జగనన్న జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బుక్కపట్నం మండల నాయకులు ఎంపీపీ శ్రీధర్ రెడ్డి జెడ్పిటిసి లతా గోవర్దన్ రెడ్డి బుక్కపట్నం మేజర్ సర్పంచ్ నాగలక్ష్మి రాజు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

### ట్యాబులు పంపిణీ చేసిన ఎంపీపీ శ్రీధర్ రెడ్డి

బుక్కపట్నం మండల కేంద్రంలో ఉన్న బాలికల ఉన్నత పాఠ శాలలో జగనన్న జన్మదినం సందర్భంగా ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థినిలకు 41 ట్యాబులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జగన్న ప్రభుత్వంలో విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతమిస్తూ నాడు నేడు కింద అనేక రకాల సదుపాయాలతో విద్యార్థులకు అన్ని అవసరాలు తీరుస్తున్న ఏకైక ముఖ్యమం త్రిగా జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు రెహమాన్, ఎంఈఓ గోపాల్ నాయక్ ,వైస్ ఎంపీపీ రత్నాకరం పతాంజలి, ఎంపీటీసీ నీలూరి ఈశ్వర్, వైయస్ఆర్సీపీ నాయకులు నారాయణస్వామి, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## జిల్లా వైద్యాధికారిణికి వినతి



**అనంతపురం రూరల్, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరం లోని డీఎంహెచ్వో కార్యాల యం లో జిల్లా వైద్యాధికారిని పి.వి. దేవి కి గురువారం 2009లో రోగి కళ్యాణ సమితి ద్వారా నియ మితులైన రెండవ ఏఎన్ఎంలు, థర్డ్ పార్ట్ కాంటాక్ట్ డిస్టిక్, మండల ఎంపి కైన ఉద్యోగులు తమ డిమాండ్లపై వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం చేస్తున్న రెగ్యులరైజేషన్ లో అర్హులమని చెబు తున్నారని, గత 15 సంవత్సరాలుగా రెండ వ ఏఎన్ఎంలుగా తాము విధులు నిర్వహిస్తున్నామని, తాము జీవో లో ఏ విధంగా నియమించ బడినది, ఆర్డర్ కాపీ లో ఉన్న విధంగా రాష్ట్ర సి ఎఫ్ డబ్ల్యూ కార్యాలయానికి పంపా లని డిఎంహెచ్ఓ కి విన్నవించారు. అలాగే తమకి వేతనాలు సైతం నెలన్నర రోజు లైనా పడడం లేదని వీటిపై సైతం చర్యలు తీసుకొని, అందరిలాగే తమకు వేతనాలు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రెండవ ఏఎన్ఎంలు ప్రభావతమ్మ, బాలనా గమ్మ, పుష్పావతమ్మ, గీత, ఆదిలక్ష్మి, రమ, నాగలక్ష్మి, సునీత, మహాలక్ష్మి, మంజుల వాణి తదితరులు ఉన్నారు.

## భావితరాలకు ఆశాదీపం సీఎంజగన్

### -మాజీ సర్పంచ్ కురుకూరు సూర్య నారాయణ రెడ్డి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** భావి తరాలకు ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఒక ఆశా దీపంలాంటి వారని పి.కొత్తపల్లి మాజీ సర్పంచ్ కురుకూరు సూర్య నారాయణ రెడ్డి తెలిపారు.ఎంపీటీసీ బొంత మాదవిలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలో ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ పాల్గొ న్నారు. చిన్నారులు మధ్యన కేకూకోసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్ ను ఊహిం చి భావితరాల కోసం అనేక సంక్షేమ పథకాలు ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టారనీ కొనియా డారు. పిల్లల బంగారు భవిష్యత్ విద్యా వైద్యం ఇతర సామా జిక రంగాల్లో విప్లవా త్మకమైన మార్పులు తీసుకొచ్చారని స్పష్టం చేశారు.ప్రాథమిక స్థాయి నుండి ఆంగ్ల విద్యా బోధన వల్ల. ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగాలు పొందు తూన్నారని.తెలిపారు. అనంతం సోషియల్ మీడియా కో కన్వీనర్ ఉంట్ల యుగంధర్ రెడ్డి విద్యార్థులకి పెన్నులు, నోట్ బుక్ లను పంచారు. కార్యక్రమం లో రమణా రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కదిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను గురువారం కదిరి పట్టణంలోని వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. లోని ఆయన కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేయడంతో పాటు కలి రూరల్ మండలంలోని మొట్టుకుపల్లి వద్ద నున్న ఆర్డిటి స్కూల్ నందు బుద్ధి మంద్య పిల్లల మధ్య వేడుక లను ఘనంగా నిర్వహించారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబం చెందిందని పేర్కొ న్నారు. ఎన్నికల్లో మరోసారి ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలం దరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే పిల్లలకు భోజన వసతి ని కల్పించారు. క్రమంలో వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలి

**-విద్యార్థులకు బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి సూచన**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని బీసీ స్టడీ సర్కిల్లో గురువారం అనంతపురం డివిజన్ పరిధిలోని బీసీ హాస్టల్ పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు ఏలా సన్నద్ధం కావాలన్న అంశంపై ప్రేరణ-శిక్షణ తరగతుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొఠారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్లో చదువుతున్న 628 మంది పదో తరగతి విద్యార్థులు అంతా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా డివిజన్ స్థాయిల్లో ప్రేరణ-శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని. మొదటి రోజు తాడిపత్రి డివిజన్,రెండో రోజు అనంతపురం డివిజన్లో నిర్వహించామని, మూడవ రోజు (శుక్రవారం) కళ్యాణదుర్గం డివిజన్లో నిర్వహిస్తామన్నారు. హాస్టల్లో ట్యూటర్లను ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే స్లిప్ టెస్టు కూడా నిర్వహిస్తామన్నారు. మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయని, ఆ పరీక్షలకు ఒత్తిడి లేకుండా సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా పరీక్షలకు ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని సూచించారు. గత ఫలితాల్లో 22 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించారని, ఈ సారి అందరూ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ఉత్తీర్ణత కావాలని కోరారు. అనంతపురం డీవైఈవో శ్రీనివాసరావు కూడా హాజరై అందరూ బాగా చదువుకొని ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు. అలాగే ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్ టీచర్లు ఆయా సబ్జెక్టులపై శిక్షణ ఇచ్చారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టల్లోని పదో తరగతి విద్యార్థులు అందరికీ డీడీ సొంత ఖర్చులతోఫ్యాడ్లు అందజేశారు. అలాగే అనంతపురం డివిజన్లోని 226 మంది పదో తరగతి విద్యార్థులకు దాత రిపోర్టర్ బి. మల్లేసు రూ.10 వేలు విలువ చేసే కం బాక్సును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత రిపోర్టర్ను డీడీ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. అలాగే డీడీని, ఏబీసీడబ్ల్యూవో సుభాషిణి, టీచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు మారుతి, కంబయ్య, ఠాగూర్, నాగరాజు, శ్రీనివాసులు, సుబ్రమణ్యం, శిరీష, రాజేశ్వరి, అరుణ, శాంతమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ఎస్సైగా ఎంపికైన
## ఆలకుంట అఖిల్ కుమార్



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** తన కలలను ఎలాగైనా సాధించుకోవాలని పట్టు పట్టి ఎస్సై కొలువును సాధించాడు ఆ యువకుడు. బత్తలపల్లి మండలం ఎం చెర్లోపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట లక్ష్మీనారాయణ కుమారుడు అఖిల్ కుమార్ ప్రస్తుతం కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఎలాగైనా ఎస్సై కావాలని తన తల్లిదండ్రులు ప్రోత్సహించడంతో పట్టుబట్టాడు. ప్రభుత్వం ఎస్సై ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయడంతో ఆ పోటీ పరీక్షలలో పాల్గొని తన సత్తా చాటి రాయలసీమ జోన్- 7లో విజయం సాధించాడు. ప్రస్తుతం ఆగలి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ డిప్యూటేషన్ పై పుట్టపర్తి సైబర్ సెల్‌కు వెళ్లాడు. గురువారం ఫలితాలు విడుదల కావడంతో అఖిల్ కుమార్ తో పాటు తన తల్లిదండ్రులు కూడా సంతోషం అంతు పట్ట లేకుండా పోయింది. తల్లిదండ్రులు అఖిల్ కుమార్ కు మిఠాయిలు తినిపించి సంతోష వ్యక్తం చేశారు.

## రమనేపల్లి పంచాయతీలో ఇద్దరికి ఎస్సై పోస్టులు

**- గ్రామంలో పండగ వాతావరణం**

**-రైతు బిడ్డలకు వరించిన ఎస్సై పోస్టులు**



మంజునాథ్



అశోక్ కుమార్ నాయక్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రమనే పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బ్రాహ్మణపల్లి తండా, రమనేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఎస్సై పోస్టులకు సెలెక్ట్ కావడం జరిగింది. పంచాయతీ పరిధిలో రెండు ఎస్ఐ పోస్టులు రావడంతో ఆ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. రమనేపల్లి గ్రామానికి చెందిన రైతు అంజనప్ప, పాలమ్మ కుమారుడు మంజునాథ్ మరియు బ్రాహ్మణపల్లి తండా గోపాల్ నాయక్ గీతాబాయి కుమారుడు అశోక్ కుమార్ వీరిద్దరు రైతు కుటుంబానికి చెందిన వారు, అంతేగాక సాధారణ రైతు కుటుంబం నుండి చదివి ఎస్సైగా సెలెక్ట్ కావడంతో గ్రామ ప్రజలు వీరిని అభినందించారు. అంతేకాక ఈ విషయం తెలుసుకున్న బంధువులు వీరికి విద్య నేర్పిన ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గ్రామ సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీ పరిధిలో ఇద్దరు యువకులు ఎస్ఐ సెలెక్ట్ కావడం చాలా సంతోషంగా ఉందని వీరికి అభినందనలు తెలుపుతున్నానని తెలిపారు.

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు.
విడపనకల్లు, పుట్లూరు

## శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే



**తనకల్లు, మేజర్ న్యూస్ :**మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ సమీపాన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన సంద ర్భంగా గురువారం జగనన్న అభిమాని శ్రీనివాసులు రెడ్డి చేపట్టిన 135 అడు గుల శ్రీ హనుమాన్ విగ్రహ నిర్మాణము, సీతారామ దేవస్థానం నిర్మాణమునకు నిర్వ హించిన శంకుస్థాపన కార్యక్రమంలో కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి, ఉరవకొండ మాజీ శాసనసభ్యులు వై. విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఎమ్మెల్యే వైయస్సార్ సిపి శ్రేణు ల ఆధ్వర్యంలో మొద ట కేక్ కట్ చేసి జగన న్నకు జన్మదిన శుభా కాంక్షలు తెలియ జేశారు. అనంతరం శంకుస్థాపన కార్య క్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చేపట్టిన కార్యక్రమం సఫలీకృతం అయ్యే విధంగా దేవదేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, వారి ఆశీ స్సులతో జగన్మోహన్ రెడ్డికి ధైర్యం, ఆయు రారోగ్యాలు ఎల్లవేళలా ఉండాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖసం తోషాలతో ఆయు రారోగ్యాలతో జీవిం చాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, మహిళా మండల కన్వీనర్ విజయలక్ష్మి, మండల కో ఆప్షన్స్ సభ్యుడు రహంతుల్లా, హేమ శేఖర్ రెడ్డి జంగం రెడ్డి, సిదానం దరెడ్డి రాందేశాయ్, సంజీవరెడ్డి, గణేష్ రెడ్డి బాలిరెడ్డి, బిఎస్ నిజాం, జెసిబి అలీ, భక్తులు, వైకాపా నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# దొంగలు పడుతున్నారు... దోచుకెళుతున్నారు

**-చోద్యంచూస్తూన్నపోలీసులు**

**మడకశిర మేజర్ న్యూస్** మడకశిర సర్కిల్ కార్యాలయ పరిధిలోని గ్రామీణం లోను , మండల కేంద్రాల్లో దొంగలు పడి అందిన కాడికి దోచుకొని వెళుతున్నా పోలీసులు చోద్యం చూస్తూండడం విశేషం. దీంతో యథేచ్ఛగా దొంగతనాలు జరిగి పోతుండడంతో పోలీసులకు సవాలుగా నిలుస్తున్నాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ బోర్లకు సంబంధించిన కేబుల్ వైర్లను దొంగలు ఎడాపెడ దోచేసుకుని వెళ్లిపోతున్నారు. మెలవాయి, సింగేపల్లి, సిద్ధగిరి, గుర్రపు కొండ, జక్కేపల్లి తదితర గ్రామాలలోని రైతుల వ్యవసాయ బోర్లయొక్క కేబుల్ వైర్లు, మంచినీటి పథకాల కేబుల్ వైర్లు అప్పనంగా దోచుకుని వెళుతున్నారు. అంతేకాక దిన్న మీద పాల్యం లో ఓ పాడి రైతుకు చెందిన మూడు పశువులను తస్కరించుకోని వెళ్ళిన విషయం విదితమే . ఇదిలా వుండగా ఉప్పిడిపల్లి, చీపులేటి, బుల్లసముద్రం గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాలలో రైతుల వ్యవసాయ క్షేత్రాల వద్ద ప్రహరీ గోడలకు ఏర్పాటు చేసుకున్న లక్షలాది రూపాయల విలువ చేసే ఇనుప గేట్లను సైతం దోచుకుని వెళ్లడం బట్టి చూస్తే పోలీసుల విధివిధాలపై సంశయించాల్సిన పరిస్థితి నెలకొందని బాధితులు పేర్కొంటున్నారు. చోరుల దాడులతో నష్టపోయిన బాధితులు ఫిర్యాదు చేసినప్పటికీ అడుగు ముందుకు వేసి పోలీసులు దర్యాప్తు చేయడం గాని నిఘా పెంచకపోవడంతో దొంగలు యథావిధిగా యంచేక్క తమ చేతులకు పని కల్పించు కొని దొంగతనాలు చేస్తూ రైతాంగానికి తీరని నష్టం కలిగిస్తు వస్తున్నారు. అంతేకాకుండా పోలీసులు తమ అధికార దర్పంతో న్యాయం కోసం స్టేషన్కు వచ్చిన బావితులపైనే అక్రమ కేసులు బనాయిస్తూ వేధిస్తున్నారన్న ఆరోపణల సైతం ఈ సర్కిల్ పరిధిలో బలంగా విన వస్తున్నాయి. ముఖ్యంగా న్యాయ , న్యాయాల కంటే వీరు కొద్దిమందికి కొమ్ముకాస్తూ సెటిల్మెంట్ లకు స్టేషనులను అడ్డంగా మార్చేసుకుంటూ రన్న వాడనలను బాధితులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సర్కిల్ పరిధిలోని ఓ ఎస్ ఐ పై జిల్లా పోలీసు అధికారికి వారి యొక్క అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేసినా పట్టించు కోలేదన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. చివరికి బాధితులు పలువురు ఉన్నా తాధికారులకు ఫిర్యాదు చేయడంతో డివిజన్ స్థాయి పోలీస్ అధికారి ఎస్ఐపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తుకు ఆదేశించారు .ఈ దర్యాప్తుకు ప్రత్యేక బృందాన్ని నియమించినట్లు తెలియ వచ్చింది. ఆది నుంచి నేటి వరకు దాదాపు ఐదు సంవత్సరాల కాలంలో ఈ పోలీస్ స్టేషన్లో అవినీతి అక్రమాలు తీవ్ర స్థాయిలో ఎదుర్కొంటుండడతో పోలీసు శాఖకి మాయని మచ్చ ఏర్పడిందన్న ఆరోపణలు బలంగా వినిఎ స్తున్నాయి. అధికార పార్టీ నేతల ఆదేశాలతో అక్రమ కేసులు బనాయించడానికి ఇది వేదికగా మారుతుంది అన్న ఆరోపణలు సైతం బలంగా వినిపిస్తున్నాయి .ఈ నేపథ్యంలోనే కొద్దిమంది పోలీసుల తీరుపై.మానవ హక్కుల సంఘాన్ని సంప్రదించడానికి కూడా సిద్ధమవుతున్నట్లు తెలిసింది .

## ప్రశాంతంగాఉండండి ఫ్యాక్షన్ జోలికి వెళ్ళకండి: ఎస్సై



**యాడికి, మేజర్ న్యూస్ :** గ్రామంలో ఇలాంటి ఫ్యాక్షన్ ఉండకూడదని తరచు గొడవలు పడకూడదు అంటూ యాడికి ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి గురువారం వెంకన్న పల్లి గ్రామంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. మా దృష్టికి తీసుకురావాలి తప్ప మీలో మీరు తవ్వుపడి సమస్యను పెద్దగా చేసుకోవద్దని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా పల్లెల్లో ఫ్యాక్షను జోలికి వెళ్లకూడదని జూదాల జోలికి అసలు వెళ్లకూడదని అలాంటివి ఏమన్నా ఉంటే మాకు సమాచారం ఇస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్సై గురు ప్రసాద్ చెప్పారు.

### సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు

# పోరాటాలను మరింత ఉధృతం చేస్తాం

**- అంగన్వాడి సంఘం, సిఐటియు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని అంగన్వాడీ టీచర్లు, సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మానవహారాన్ని నిర్వహించి తమ నిరసన గలాన్ని వెలిబుచ్చారు. తదుపరి అంగన్వాడి కార్యకర్తలు పట్టణములోని పలు కూడలిలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ ధర్మవరం ప్రాజెక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి చంద్రకళ, పోతక్క, దిన,అరుణ మాట్లాడుతూ గత పది రోజులుగా తాము సమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. చాలీచాలని జీతాలతో తమ కుటుంబ పోషణ మాకు భారమైందని ప్రభుత్వానికి తెలిపిన కూడా స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రము కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాజువిటీని రాష్ట్రంలో అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలకు పెంచాలని, ఆఖరివేతనములో 50శాతం పెన్షన్ ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కృష్ణవేణి భువనేశ్వరి లలిత అధిక సంఖ్యలో అంగన్వాడీ యూనియన్, సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రొద్దంలో ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహం దగ్గర ముఖ్యమంత్రి వైఎస్ జగ్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. మొదట దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పులమాలతో అలంకరించి నినాదాలతో కీర్తించడం జరిగింది. తరువాతే కేక్ కట్ చేసి బర్త్ డే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో స్థానిక సర్పంచు రూప, యం.పి.పి చంద్రశేఖర్, స్వచ్ఛ ఆంధ్ర స్టేట్ డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, కన్వీనర్ బోయ తిమ్మయ్య, పెనుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు, జిల్లా సాంస్కృతిక కన్వీనర్ జెట్టి మారుతిరెడ్డి, రాజగోపాలరెడ్డి, రాజారెడ్డి, సింగిల్విండో చైర్మన్ లక్ష్మీ నారాయణరెడ్డి, సర్పంచులు, యం.పి.టి.సి.లు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గృహసారథులు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# అక్రమ ఓటర్లను చేర్చిన బిఎల్ఓలను సస్పెండ్ చేయాలి

**-ఈఆర్ఓకు తెదేపా ఫిర్యాదు**



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం నియోజకవర్గంలో బూత్ లెవెల్ అధికారులు విచ్చలవిడిగా అధికార పార్టీకి అనుకూలంగా దొంగఓట్లు నమోదు చేస్తూ, టిడిపి సానుభూతిపరుల ఓటర్ నమోదు కోసం ఆన్లైన్లో ఫామ్6 అప్లై చేస్తే వాటిని తిరస్కరించడం లాంటి చర్యలకు పాల్పడుతున్న బిఆర్ఓ లను తక్షణమే సస్పెండ్ చేయాలని టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సాక్షాలతో సహా నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తెదేపా ఫిర్యాదులో భాగంగా ధర్మవరం నియోజకవర్గంలో బూత్ లెవెల్ అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా విచ్చలవిడిగా దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని, అందులో భాగంగానే బూత్ నెంబర్ 237 ఇందిరమ్మ కాలనీలో గల డోర్ నెంబర్ 26/%వా%3/676 లో గత మూడు సంవత్సరాలుగా నివాస యోగ్యంగా లేని ఈ డోర్ నంబర్ లో గత అక్టోబర్ 27న పబ్లిష్ అయిన డ్రాఫ్ట్ రోల్ లో అడ్రస్ తెలియని నాలుగు దొంగ ఓట్లు సీరియల్ నెంబర్ 1111:- దంపెట్ల ప్రమిత్ కుమార్ రెడ్డి,1222:- దంపెట్ల పెద్దిరెడ్డి,1223:- దంపెట్ల సింధు,1224:- దంపెట్ల శ్రీదేవిల అడ్రస్ తెలియని వారిని ఓటరుగా బూత్ లెవెల్ అధికారి ఓటర్ లిస్టులో ఎక్కించడం జరిగిందని తక్షణమే వీటిపై విచారణ చేసి సంబంధిత 237వ నంబర్ బూత్ లెవెల్ అధికారి అయినటువంటి జే.గౌరీపతి ని సస్పెండ్ చేయాలని, అదేవిధంగా ధర్మవరం పట్టణంలో గల మారుతీనగర్, లోగల బూత్ నెంబర్ 248 డోర్ నెంబర్ 29-105-3 గత 30 సంవత్సరాలుగా ఇదే డోర్ నెంబర్ లో పి.మహబూబ్ బాషా నివాసం ఉండగా తన కూతురు అయిన పి.అంజుమ పేరుపై ఓటును కొత్తగా ఆన్లైన్లో నమోదు కోసం అప్లై చేయగా స్థానిక 248 వబూత్ లెవెల్ అధికారి అయినటువంటి ఎస్.ముబీనాభాను అర్జీ దారురాలైన పొరాళ్ల అంజుమ స్థానికంగా నివాసం లేరని అప్లికేషన్ ను రిజెక్ట్ చేయడం జరిగిందని. పై బూత్ లెవెల్ అధికారి ఎస్.ముబీనాభాను గారు కనీసం ఫీల్డ్ వెరిఫికేషన్ చేయకుండా అప్లికేషన్ దారులు తెదేపా సానుభూతిపరులనే ఒకే ఒక ఉద్దేశంతోనే అప్లికేషన్ రిజెక్ట్ చేయడం జరిగిందని కావున ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను భేఖాతరు చేస్తూ ఇష్టానుసారం విధులు నిర్వర్తిస్తున్న పై బూత్ లెవెల్ అధికారులైన ఇద్దరినీ విచారణ జరిపి తక్షణమే తమ విధుల నుండి సస్పెండ్ చేయాలని ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి గారికి లిఖితపూర్వకంగా తెదేపా ఫిర్యాదు ద్వారా వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీశైలం పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్,ఉద్యోగుల సమ్మెకు ఉపాధ్యాయ సంఘాల మద్దతు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విద్యా శాఖకు చెందిన (ఎస్ఎస్ఎ) కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఈ నెల 20 నుండి తలపెట్టిన నిరవధిక సమ్మె కార్యక్రమానికి గోరంట్ల మండల అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి పుట్టపర్తి నందు ఏర్పాటు చేసిన నిరవధిక సమ్మె శిబిరానికి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు గత 20 సంవత్సరాలుగా ఉద్యోగాన్నే నమ్ముకుని పనిచేస్తున్న ఎస్ఎస్ఎ (కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్) సిబ్బందిని రెగ్యులర్ చేయడం, లేదా మినిమం టైం స్కేల్ (ఎంటిఎస్) ను వర్తింప చేయడం వంటి హామీలను తక్షణం అమలు చేయాలని, అరకొర జీతాలతో అలమటిస్తున్న ఎస్ఎస్ఎ సిబ్బందికి వేతనాలు రెండు మూడు నెలలు ఆలస్యం చేయడం తీవ్రమైన సంకట చర్యగా భావించి, వెంటనే జీతాలు విడుదల చేసి, ప్రతి నెలా క్రమం తప్పకుండా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మీరు చేస్తున్న ఉద్యమానికి మీ వెన్నంటే ఉంటామని, నిరుత్సాహం చెందకుండా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని కోరారు. అదేవిధంగా మా ఉపాధ్యాయ సంఘాల తరఫున ఎటువంటి సహాయానికైనా సిద్ధమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గోరంట్ల మండలం నుండి సుధాకర్ రెడ్డి, నాగరాజు, దామోదర్ రెడ్డి, నీలం అశోక్, బాలకృష్ణ, రవీంద్ర, ఆదినారాయణ, సూర్యనారాయణ రెడ్డి, సుధాకర్, మనోహర్ నాయక్, శివారెడ్డి మరియు గోరంట్ల మండల ఎస్ఎస్ఎ సిబ్బంది హాజరయ్యారు.

### దేవదాయ శాఖ పరిధిలోకి

# బూదగవి సూర్య దేవాలయం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని దేవదాయ శాఖ పరిధిలోకి స్వాధీనం చేసుకున్నట్లు, ఇకనుంచి ఆలయ ఆలనా పాలన దేవదాయ శాఖ నిర్వహణలో కొనసాగుతుందని సమూహ ఆలయ కార్య నిర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. సమూహ ఆలయ కార్య నిర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య గురువారం విలేకరులతో మాట్లాడుతూ సంబంధిత వివరాలను వెల్లడించారు. ఉరవకొండ సమూహ ఆలయ అధికారిని ఆదేశిస్తూ దేవదాయ శాఖ విజయవాడ కమిషనర్ నుంచి నెం.ఆర్సి.ఎన్ఓ.ఇ2/సిఓఇ-15021 / 147/ 2023 తేదీ 2023 నవంబర్ 6 న సూర్య దేవాలయాన్ని తమ పరిధిలోకి తీసుకోవాలని ఉత్తర్వులు వెలువడినట్లు తెలిపారు. దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులను అనుసరిస్తూ 2023 డిసెంబర్ 21 ( గురువారం ) న ఆలయాన్ని తమ స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఇప్పటినుంచి ఆలయ నిత్య పూజ కైంకర్యాలు, ఉత్సవాలు, ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను దేవదాయ శాఖ నిర్వహిస్తుందని ఉరవకొండ సమూహ ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు.

### ముక్కోటి ఏకాదశికి

# ఏర్పాట్లు సర్వం సిద్ధం

**-ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం,**
**వైస్ చైర్మన్ కుండ చౌడయ్య**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈనెల 23వ తేదీ ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు సర్వం సిద్ధం చేయడం జరిగిందని ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, వైస్ చైర్మన్ కుండా చౌడయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆలయ కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన తెల్లవారుజామున రెండు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉత్తర ద్వార దర్శనము తదుపరి మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి రాత్రి 10 గంటల వరకు దక్షిణ ద్వారా దర్శనమును భక్తాదులకు కల్పించబడునని తెలిపారు. అదేవిధంగా జనవరి 14వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి శ్రీ గోదాదేవి వాళ్ళ కళ్యాణ మహోత్సవం కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజున అత్యంత వైభవంగా ప్రత్యేక పూల అలంకరణను భక్తాదులకు ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నరు. దాతలు స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సహకారంతో పాలకవర్గము, దేవాలయ ఈవో వెంకటేశులు, ఆలయ అర్చకులు, సిబ్బంది నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. సేవా వాలంటీర్లుగా సత్య సాయి సేవ సమితి, వాసవి సేవా సమితి, అయ్యప్ప సేవా సమితి తో పాటు స్వచ్ఛందంగా వాలంటీర్లు కూడా రానున్నారని తెలిపారు. ఈ ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా పుష్పాలంకరణ దాతలుగా రూ.4,116 నుండి ఒక లక్ష రూపాయల వరకు అనేకమంది దాతలుగా ముందుకు రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉభయ దాతలుగా కీర్తిశేషులు ఓబులమ్మ దాశెట్టి నారాయణస్వామి వారి కుమారులు, అంబటి నాగరాజు అంబటి శ్రీధర్లు, పుష్ప అలంకరణకు గాను ఉభయ దాతలుగా కుండా శారదమ్మ, కుండ చౌడయ్య లు ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పిస్తారని తెలిపారు. కావున భక్తాదులు ఈ ముక్కోటి ఏకాదశి వేడుకలకు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ జగ్గాబరిని, ఆలయ మేనేజర్ రామశాస్త్రి, అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తితో ఆడితే విజయోత్సవం తోడవుతుంది

## -ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించాలంటే మనసుండాలి
## -రాష్ట్ర బోయ కార్పొరేషన్ చైర్మెన్ పొగాకు రామచంద్ర


కేక్ కట్ చేస్తున్న నాయకులు



విన్నర్స్ కు ట్రోఫీ అందజేస్తున్న నాయకులు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** క్రీడా స్ఫూర్తితో ఆడితే విజయోత్సవం తోడై ఎవరికైనా విజయం తప్పక వరిస్తుందని, రాష్ట్ర బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడలు నిర్వహించాలంటే మనసుండాలని, అలాంటి క్రీడా స్ఫూర్తి ఉన్న రమాకాంతరెడ్డి కి పెనుకొండ నియోజకవర్గం తరపున కృత్జతలు తెలుపుతున్నామంటూ . మండల కేంద్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజక వర్గం వైసీపీ నాయకులు రమాకాంతరెడ్డి నిర్వహిస్తున్న అర్కె పీఎల్ టోర్నమెంట్ విజేతలకు గురువారం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. నవంబర్ 23 నుండి నియోజకవర్గ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. 80జట్లు పాల్గొనగా గురువారం పెనుకొండ థండర్ జట్టు, సోమందేపల్లి తైలవా జట్లు ఫైనల్ కు చేరుకొన్నాయి. గురువారం రెండు జట్లకు ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. రాష్ట్ర బోయ కార్పొరేషన్ ఛైర్మెన్ పొగాకు రామచంద్ర, రమాకాంతరెడ్డి, గంపల రమణారెడ్డి, నాగభూషన్రెడ్డి తదితరులు టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. ముందుగా బాటింగ్ చేసిన సోమందేపల్లి తలైవా జట్టు 16 ఓవర్లలో 78 పరుగులు చేశారు. అనంతరం బాటింగ్ కు దిగిన పెనుకొండ థండర్ జట్టు 15 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 79 పరుగులు చేసి విజయం సాధించింది. మ్యాచ్ కు సంబందించి బహుమతుల పంపిణి కార్యక్రమం రమాకాంతరెడ్డి కుమారుడు పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ముఖ్యమంత్రి జగన్ పుట్టిన రోజు సందర్బంగా పార్థసారథిరెడ్డి ప్రత్యేకంగా తయారుచేసిన 50 కేజీల కేక్ ను నాయకులు కట్ చేసారు. సమావేశంలో రమాకాంతరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి కి క్రికెట్ అంటే చాలా ఇష్టమని, ఆయన జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహించామన్నారు. టీంలు కూడా పెద్దఎత్తున పాల్గొని పోటీ పడ్డాయన్నారు. ఎన్ని జట్లు పాల్గొన్న అత్యంత ప్రతిభ కనబరిచిన జట్టు విజయం సాధిస్తుందన్నారు. ఓడిపోయిన జట్లు నిరాశ పడకుండా విజయానికి కృషిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడల్లో రాణిస్తే జాతీయ స్థాయిలో రాణించడానికి వీలవుతుందన్నారు. నెలరోజులపాటు జరిగిన టౌర్నమెంట్లో పాల్గొన్న జట్లకు ఆయన కృత్జతలు తెలిపారు. భవిష్యత్తులో అందరి సహకారంతో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడానికి తప్పక తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెనుకొండ జట్టుకు విన్నర్ కప్ తో పాటు లక్ష రూపాయలు, రన్నర్స్ జట్టుకు కప్ తో పాటు రూ.50వేలు నగదును అందజేశారు. టోర్నమెంట్ నిర్వాహకులు రమాకాంతరెడ్డి కి పెనుకొండ నియోజక వర్గం ప్రజలు కృత్జతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మావటూరుసుధాకర్ రెడ్డి, రొద్దం అక్కులప్ప, పరిగి బాలాజీ, సోమందేపల్లి సర్పంచ్ గంగమ్మ నరసింహమూర్తి, సోమందేపల్లి వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణ రెడ్డి, నాగభూషణ్ రెడ్డి, సంజీవరెడ్డి, పెనుకొండ యాక్షన్ టీమ్ అధ్యక్షులు పాలసముద్రం దిలీప్ రెడ్డి, సజ్జా రెడ్డి, ఆర్ సి రెడ్డి, యల్లారెడ్డి, పత్తికుంటపల్లి చంద్రా రెడ్డి, వెలిదడకల అశ్వత్ రెడ్డి, కల్లిగేరి గంగి రెడ్డి, పరిగి జయ సుధాకర్ రెడ్డి, గుడి పల్లి కళ్యాణ్, మీసేవ నందారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, జగదీష్ రెడ్డి, రాజ్ కుమార్, ఎస్.ఎం.భాష, వాటర్ రెడ్డి, మునిమడుగు శ్రీనివాస రెడ్డి, వెంకట్ రెడ్డి, దుద్దేబండ శ్రీన, వీరా రెడ్డి, చంద్రా రెడ్డి, వెలగమకుల పల్లి గంగప్ప, కురవండ్ల పల్లి లింగేష్, ఆంజనేయులు, నరసింహులు, జగదీష్ రెడ్డి, గాజుల ప్రతాప్, గోవిందమ్మ గారి శ్రీనివాసులు, పాలసముద్రం నాగభూషణ రెడ్డి, రొద్దం మండలం మద్దిలేటి సురేష్, ఆంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని, ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న అమ్మ ఒడి, ట్యాబుల పంపిణీ తదితర అవసరాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, ఎంపీడీవో అమృతరాజు తెలిపారు. గురువారం స్థానిక ఎస్.కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిది వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంఈఓ ఈశ్వరప్ప అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 160 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థిని విద్యార్థులు ట్యాబ్ ల ను పాఠ్యాంశాల కోసమే వినియోగించుకోవాలని సూచించారు. పిల్లలు ఇంటి వద్ద ఇతరత్రా అవసరాలకు వాటిని వినియోగించరాదని, ట్యాబ్ లు పాడైతే వాటిని తిరిగి మరమ్మతులు చేసి ఇస్తామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని 2 రమాదేవి, ఇన్చార్జి హెచ్ఎం మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు తిరుపతయ్య, దాదా కలందర్, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు 'బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ'

### ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ రాక



**రాప్తాడు, మేజర్ న్యూస్ :** 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంను రాప్తాడు మండల కేంద్రం నందు నేడు అనగా శుక్రవారం మధ్యాహ్నం 2:30 గంటలకు మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, మండల కన్వీనర్ పంపు కొండప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తెదేపా మినీ మేనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి వివరించనున్నారు. కావున రాప్తాడు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ




**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హెచ్. సిద్దాపురం గ్రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి 56 మంది విద్యార్థులకు ట్యాబ్ లను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గౌరీ శంకర్ ఆధ్యక్షతన మండల వైసిపి కన్వీనర్ ఎం వన్నూరస్వామి సమక్షంలో ట్యాబ్ లను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కాంతరాజ్, రామంజి నేయులు, గిరిజపతి, హనుమంతరాయప్ప, హనుమంతరాయుడు, రామంజీనేయులు, రవి గౌడ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్ల సమస్యలను పరిష్కరించుకుంటాం

### - సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎన్ లోకేష్



**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టినటువంటి నిరవధిక సమ్మె 10వ రోజు డి.హిరేహాల్ మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్లు చేపట్టిన సమ్మెకు గత పది రోజుల నుండి అంగన్వాడి వర్కర్లు సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ 10 వ రోజు అంగన్వాడీ వర్కర్లు సిఐటియు నాయకులతో దీక్ష కొనసాగించారు. అనంతరం ఎన్ లోకేష మాట్లాడుతూ,ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయమని అంగన్వాడి వర్కర్లు పోరాటం కొనసాగిస్తుంటే, స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు గోవిందమ్మ, అనురాధ, రూప, లలిత మరియు మండల అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎన్ లోకేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ధర్మవరం ప్రభుత్వ పాఠశాలలో వైయస్ఆర్ విద్యార్థి విభాగం అధ్యర్యంలో వందలాది విద్యార్థుల మధ్య జగనన్న కీ చిన్నారులు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పురుషోత్తం రాయల్, స్టేట్ జాయింట్ సెక్రటరీ వేముల అమరనాథ్ రెడ్డి, సోషల్ మీడియా టౌన్ కన్వినర్ రాజశేఖర్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.



## రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ

**తనకల్లు, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహిం చారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు గురువారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ రామ్ దేశాయ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్డు అందజేసి ఆసుపత్రి పారిశుధ్య సిబ్బందికి నూతన వస్త్రాలు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ మధుసూధన్ రెడ్డి, మహిళా మండల కన్వీనర్ విజయలక్ష్మి, వైఎస్సార్సీపీ నాయకులు చిదా నందరెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, సంజీవరెడ్డి, బాలిరెడ్డి,సి ఆర్ పల్లి శ్రీధర్ రెడ్డి, కొండా మల్లికార్జున,గణే ష్ రెడ్డి, హిమ ధర్ రెడ్డి ,ఈశ్వర్ రెడ్డి ,జంగమ రెడ్డి,మైనారిటీ నాయకులు బి.ఎస్.నిజాం, రాజశేఖర రెడ్డి, సాయిప్రతాప్ రెడ్డి , శంకర్ రెడ్డి,మరాలపల్లి రమణ, ప్రభాకర్ రెడ్డి,రమేష్ నాయక్, రామ కృష్ణ , తిమ్మ య్య, చంద్రప్ప, గంగాధర, ఆసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**రొళ్ల, మేజర్ న్యూస్ :** జనం మెచ్చిన జననేత, సంక్షేమ పథకాల రథసారథి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మడకశిర తులసిదామా



వృద్ధాశ్రమంలో అన్నదానం ఏర్పాటు చేశారు. గురువారం రాష్ట్ర కుంచిటి ఒక్కలిగా కార్పొరేషన్ చైర్పర్సన్ డాక్టర్ బి నళిని, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు రవి శేఖర్ రెడ్డి, రంగే గౌడ్ జడ్పిటిసి బూత్ రాజు, సీనియర్ నాయకులు, లాయర్ అశ్వత్థ నారాయణ , హనుమంత రాయుడు , ఈర్ల లక్కప్ప, గుడుదల్ని నాగరాజు, ఎక్స్ ఎం పి పి ఎల్ కే నరసింహప్ప, ఆగలి, రిటైర్డ్ ఇంజనీర్ శివలింగప్ప, ,వెంకటస్వామి బి ఎన్ మూర్తి, ధనరాజు, కల్లు మరి శ్రీరాములు, ఆగలి వెంకటస్వామి , మల్లికార్జున్ గౌడ్, లాయర్ నరసింహమూర్తి, గడ్డం నర్సయ్య గౌడ్, తదితరులు తులసి దామ వృద్ధాశ్రమంలో వృద్ధులచే జగనన్న పుట్టినరోజు బర్తే కేకును కట్ చేయించి ,వృద్ధులకు అన్నదానము చేసి పండ్లు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం నాయకులందరూ కలిసి తులసీదామలో వెలసిన వేణుగోపాల స్వామికి పూజలు చేయించారు.రాష్ట్రములో 175 అసెంబ్లీ స్థానాలకు 175 మంది ఎమ్మెల్యేలను గెలిపించి మరొకసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి రాష్ట్రాన్ని పరిపాలించడానికి స్వామి ఆశీర్వాదం చేయాలని మొక్కులు చెల్లించుకున్నారు.

## అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపిన బీసీవై నాయకులు డాక రాజు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సమయంలో అంగన్వాడి ఉద్యోగులకు చాలా హామీలు ఇచ్చి, దాదాపు ఐదేళ్లు కావస్తున్న ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలంతా సమ్మె నిర్వహించారు.తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న అంగన్వాడీలు సమ్మె గురువారం పదోవ రోజుకు చేరుకుంది.తాడపత్రి పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీల సమ్మెకు గురువారం భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు జిల్లా సమన్వయ సారధి దాకా రాజు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చేసి 26వేలు పెంచాలని డిమాండ్ చేశారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెద్దిరాజు యాదవ్, నవీన్ కుమార్, రవీంద్ర మరియు శేఖర్ తదితర కార్యకర్తలు సమ్మె లో పాల్గొన్నారు.



## అంగన్ వాడీలంటే
# అంత అలుసా?

**- సిపిఐ నియోజక వర్గ ఇన్చార్జి పవిత్ర**

**మడకశిర మేజర్ న్యూస్ :**అంగన్ వాడీలు అంటే ప్రభుత్వానికి అంత అలుసా అని సి పి ఐ తాలుకా ఇన్ చార్జీ పవిత్ర మండి పడ్డారు. వేతనాలుపెంచాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తు అంగన్ వాడీలు చేపట్టిన సమ్మే గురువారం నాటికి 10 రోజుకు చేరకుంది . న్యాయ పరమైన కనీస హక్కుల సాధనకై చేపట్టిన అంగన్ వాడీల సమ్మేకు సిపిఐ నాయకురాలు పవిత్ర సంఘీభావం తెలుపుతూ సమ్మేలో పాల్గొనింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారీమణులు అంగన్వాడీల సమస్యలను ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డిపట్టిం చుకోకపోవడంసిగ్గుచేట న్నారు.అంగనవాడీలు కేవలం మహిళలు అని చిన్న చూపు చూస్తున్నారా? ముఖ్యమంత్రి గారు మహిళల ఓట్లతో నే కదా ముఖ్యమంత్రి అయ్యారు అన్న మాట మర్చిపోతున్నారు అని గుర్తు చేశారు. అదే మహిళలు తలుచుకుంటే నిన్ను గద్దె దించుతారు. పది రోజులుగా మహిళలు రోడ్డున పడి ధర్నా చేస్తుంటే కనీసం పట్టించుకో కపోవడం దారుణం అని మం డి పడ్డారు.అదే మీ అమ్మ



, చెల్లి ఈ స్థితిలో ఉంటే మహిళలు పడుతున్న బాధ మీకుతెలుస్తుందన్నారు. మీ పుట్టుకకు ఒక మహిళ కారణం అన్నది గుర్తు తెచ్చుకోని ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి న్యాయ మైన అంగన్ వాడీల కోర్కెలను తీర్చకపోతే రోడ్డులో పెట్రోల్ పోసుకొని అంటించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈరోజు మీ పుట్టినరోజు సందర్భంగా ఎన్నో లక్షల కోట్లు ప్లెక్సీలకు కేకక్ లకు వృధా చేస్తున్న మీరు అందులో ఒక్క శాతం వీరికి ఇస్తామని చెప్పలేకపోవడం బాధాకరమన్నారు.బటన్ నొక్కుతున్న ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికైనా పుట్టినరోజు సందర్భంగ అంగనవాడీల కార్యకర్తల కోసం ఒక్కసారి బటన్ నొక్కాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో జరుగబోవు ఎన్నికల్లో మహిళలు నిన్ను ఓడిస్తారని హెచ్చరించారు.

## విద్యార్థులు ట్యాబ్లను సద్వినియోగం చేసుకోవాలి

**రొళ్ల, మేజర్ న్యూస్ :** రొళ్ల మండలంలోని ఉన్నత, కేజీబీవీ,



గురుకుల పాఠశాల ల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా రాష్ట్రము లో జగనన్న ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్ లను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ అనంతరాజు, కన్వినర్ నరసింహరెడ్డి, జేసీఎస్ కన్వినర్ నాగేంద్ర విద్యార్థులకు సూచించారు. గురువారం రత్నగిరి,బి.జి హళ్లి, హెచ్.టీ హళ్లి, అనుపనహళ్లి, ఎం రాయపురం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సీఎం వైస్.జగన్మోహన్ రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా మడకశిర తాలూకా కుంచిటిగ సంఘము అధ్యక్షు లు, జడ్పీటీసీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. 8వ తరగతి చదువుతున్న 170 మంది విద్యార్థులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్, సింగిల్ విండో అధ్యక్షులు మోతీలాల్ ,సర్పంచ్ లు చినరంగప్ప, ,రవి, రొళ్ల మండలం వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర
# నవశకానికి నాంది

**-రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి**



**మడకశిర మేజర్ న్యూస్ :** నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్రకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది తరలివచ్చి నవ శకానికి నాంది పలికారని రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. యువకులం పాదయాత్ర పై ఆయన మేజర్ న్యూస్ తో చరవాణి లో ముచ్చటించారు. యువగళం పాదయాత్రకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ సభకు విచ్చేసి కార్యకర్తలకు ఉత్సాహాన్ని అందించారని ఈ సభ విజయవంతం కావడంతో వైకాపా నేతల్లో ఓటమి భయం పట్టుకుందన్నారు.. టిడిపి జనసేన పొత్తు చారిత్రాత్మకమని చంద్రబాబు పేర్కొనడం ద్వారా ఈ రాష్ట్రంలో తిరిగి టిడిపి జనసేన కూటమి అధికారం చేజెక్కించుకుంటుందన్నారు. ఈ రెండు పార్టీల పొత్తు కేవలం ప్రజల కోసం ప్రజా ప్రయోజనాల కోసం ఏర్పడిందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం జనం టిడిపి జనసేన కూటమికి 160 శాసనసభ స్థానాలు 25 అసెంబ్లీ స్థానాల్లో విజయం అందించాలన్నారు చంద్రబాబు నాయుడు ది విజినరీ అయితే జగన్ ది ప్రిజినరీ అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అహంకారానికి, ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రజలకు విద్య వైద్యం మౌలిక వసతులు కల్పించే బాధ్యతను టిడిపి పార్టీ తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.



## ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు

**రొళ్ల,మేజర్ న్యూస్ :** రాష్ట్రములో అందరి ప్రియతమ నాయకుడు, జనం మెచ్చిన జననేత, సంక్షేమ పథకాల రథసారథి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం రొళ్ల మండల కేంద్రంలో కుంచిటి ఒక్కలిగా సంఘము అధ్యక్షులు అనంతరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో ముందుగా వైస్సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించి పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. బస్టాండ్ ఆవరణంలోనే అన్నదానం కూడా ఏర్పాటు చేశారు. రాష్ట్రములో నాలుగున్నర ఏళ్ల లో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ద్వారా సుపరి పాలన అందించారు.అదే విదంగా రానున్న ఎన్నికల్లో కూడ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిస్తే ఆ తరువాత రాష్ట్రములో సంక్షేమ పథకాలతో విప్లవం సృష్టించి సుబిక్ష పాలన అందించ నున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత, కన్వినర్ నరసింహరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, సర్పంచులు చినరంగప్ప, రవి, సింగిల్ విండో అధ్యక్షులు మోతిరామ్ నాయక్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శిలుగా ఈరేష్, నాగార్జున

**మడకశిర మేజర్ న్యూస్**

ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం జిల్లా నూతన అధ్యక్షులు గా మడకశిర ప్రాంతానికి చెందిన ఈరేష్ ను ఎంపిక చేసింది. బుధవారం నాడు మడకశిరలో జరుపుకున్న జిల్లా ఐదవ మహాసభలు ముగింపు లో జిల్లా నూతన కమిటిని రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేసుకున్నారు. ఇందులోభాగంగానేకార్యదర్శిగా ధర్మవరం నాగార్జున ను 11 మంది తో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికయిన సభ్యులు మాట్లాడుతూ మమ్మల్ని ఎన్నుకొన్నందుకు విద్యార్థి నాయకులు కు ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్ లో విద్యార్థి సమస్యలు పై మరింత బాధ్యత గా పోరాటం చేస్తామని అన్నారు .జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సమస్యలు పై నిరంతరం ఉద్యమం నడుపుతామని అన్నారు.



## మానవహారంగా ఏర్పడి అంగన్వాడి కార్యకర్తలు నిరసన

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** తమ సమస్యల పరి ష్కారం, న్యాయమైన హక్కుల సాధన కోసం గత పది రోజులుగా ఆందోళన బాట పట్టిన అంగన్వాడీలు గురు వారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై మానవ హారంగా నిలచి ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు నిరసనగా నినాదాలు చేశారు. కనీస వేత నాలు, ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, వంటి డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తం గా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న ప్రభుత్వం స్పందించ కపోవడం దారుణ మన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలని కోరారు.

## నేడు మాదిగ ఆత్మీయ కలయిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని అంబేద్కర్ భవన్లో నేడు మాదిగల ఆత్మీయ కలయిక, చర్చ కార్యక్రమం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు. రమణ మాదిగ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు రావాలని ఆయన కోరారు.



## ఘనంగా ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కదిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నిర్వహించా రు. వైఎస్ఆర్సిపి నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్ధారెడ్డి జన్మదిన కేకును కట్ చేయించారు. అనంతరం కేక్ ను కార్యకర్తలు నాయ కులు పంచిపెట్టి సంబరాలు జరుపు కున్నారు. పట్టణంలోని వేమారెడ్డి కూడలిలో వైసిపి నాయకులు ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి జన్మదిన కేకును ఎమ్మెల్యే చే కట్ చేయించారు. పెద్ద ఎత్తున బాణసంచా పిలిచి తమ అభిమానాన్ని చాటుకు న్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో మళ్లీ వైసీపీ గెలుపొంది ముఖ్య మంత్రి కావడం ఖాయ మని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పేదలను సంపన్నులను చేయడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యం



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పేదలను సంపన్నులను చేయడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యం అంటూ పట్టణంలోని కృష్ణాపురం రోడ్లో పర్యటించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా జెసి అస్మిత్ రెడ్డి కృష్ణాపురం22వార్డులో పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీప్రవేశపెట్టిన " మహాశక్తి పథకం క్రింద ప్రతి ఒక్క మహిళకు 18 నుండి 59 సంవత్సరాల వరకు సంవత్సరానికి 15 వేలు , యువతకు నిరుద్యోగ భృతి క్రింద ప్రతి నెల 3 వేలు రూపాయలు, అందిస్తామని అలాగే 20 లక్షల ఉద్యోగాలు యువతకు, తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15 వేలు,,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ,ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం అని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వైస్ చైర్మన్ లు సరస్వతి, రహీమ్, కౌన్సిలర్ విజయకుమార్, తలారి అరుణ, రమాదేవి, రేష్మ పర్వీన్, రసూల్ బి, లక్ష్మీదేవి ,శేక్షావలి, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు నర్సింహ అచారి, తెలుగుదేశం పార్టీ నాయకులు , జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెవిలో పూలు పెట్టుకొని సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

### రెండవ రోజు సమ్మెకు మద్దతు తెలిపిన పలు సంఘాలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా కలెక్టరేట్ వద్ద గురువారం రెండవ రోజు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు చెవిలో పూలు, కాలీఫ్లవర్ పెట్టుకొని నిరసన సమగ్ర శిక్ష ఉద్యోగుల ఎస్ ఎస్ ఏ జెఏసి జిల్లా చైర్మన్ కె విజయ్ అధ్యక్షతన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీనీ అమలు చేయకుండా వైసిపి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. కనీస వేతనాలు ఇవ్వకుండా, నెలలు తరబడి పెండింగ్లో వేతనాలు ఉండడంతో ఉద్యోగుల కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 2,800 మంది సమగ్ర శిక్షలో పనిచేస్తున్నారని , వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.రెండవ రోజు కూడా జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు ఎంఈఓ కార్యాలయాలు మూసివేసి కార్యాలయం మూసివేసి సమ్మెలో పాల్గొన్నారు.ఈ సమ్మెకు మద్దతుగా ప్రధానోపాధ్యాయులు సంఘం జిల్లా అధ్యక్షు



డు జయరామిరెడ్డి, ఏపి మండల అధికారులు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్య నారాయణ ,వెంకట రమణ నాయక్ , పోర్టో జిల్లాకార్యదర్శులు లక్ష్మీనారాయణ వెంకటనారాయణ రెడ్డి, ఎ పి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జయరాం , ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు జిల్లా కార్యదర్శి సిరాజుద్దీన్ సీఎంఓ గోపాల్, జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు నాగమణి ఎస్ఎఫ్ఐ తదితరులు మద్దతు తెలియ చేశారు. ఈ కార్ర్యమములో మనోహర్ ,సిఆర్పి నాయకులు అంజన్ రాజు ,దేవి,మోహన్,శంకర్ బాబు, రామాంజనేయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ శంకర్ రెడ్డి దాదు, మండల్ లెవెల్ అకౌంటెంట్ రామ్మోహన్ అనిల్ వినయ్, మెసెంజర్ అరుణ కుంటప్ప ,లింగరాజు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీ అయ్యప్పస్వామి

# గ్రామోత్సవం

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :**

నల్లచెరువు మండల కేంద్రంలో శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం గురువారం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. నల్లగుట్ట శ్రీఆంజనేయస్వామి ఆలయంలో గురు వారం ఉదయం నుండి ఆలయశుద్ధి, గణపతి పూజ మొదలుకొని సకల దేవతల సంకీర్త నలు,లోకవీరం, శ్రీ అయ్యప్ప భజనలు అర్చనలు, అభిషే కాలు, పడి పూజ, ప్రత్యేక పూజలు, దూపదీప నైవేద్యాలు సమర్పించారు. దాదా పు 200 మంది భక్తు లు అన్నదానం స్వీకరిం చారు. మధ్యాహ్నం ఆంజనేయస్వామి ఆలయం నుండి మొదలైన అయ్యప్ప స్వామి చిత్రపటం ఊరే గింపు నల్లచెరువు పురవీదుల గుండా సాగింది. దారి పొడు వునా మాలదారులు భజనలు, భక్తి గానాల నృత్యా లుతో ఊరేగిం పు కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. దారి పొడువునా భక్తాదులు టెంకా యలు కొడుతూ స్వామి వారినీ దర్శించుకొని భక్తిని చాటారు. స్వామివారి ప్రసాదాలును అందు కున్నారు.గురుస్వామి రొద్దం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత కొన్ని



సంవత్సరాలుగా ఊరేగింపు కార్యక్రమం మాల దారులు దాతల సహకారంతో కొన సాగిస్తున్నమని, అయ్యప్ప మాలధా రణ ద్వారా ఆరో గ్యం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మికం పెంపొం దుతాయని తెలిపారు. అయ్యప్ప మాల దారులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవస్థానముకు ప్రభు త్వ స్థలంకోసం వినతి ఇచ్చామని, స్థలం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతు న్నామన్నారు.ఈ అశోక్ ,కేపి రామాంజి నేయులు, రామ్ ప్రసాద్, జతిన్, దాదెం కుషల్ రెడ్డి, నరసింహ రెడ్డి, కార్తిక్, హరీష్, విన్ని, మల్లి, అంజి, సోము, ఓబులేసు, బొండాల రమేష్, ప్రిన్స్, మేకల మహేష్, బొట్లు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి సన్మానం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రామగిరి మండలం కుంటిమద్ది నుండి సుద్దగుంటపల్లి గ్రామం నికి తారు రోడ్డు నిర్మాణం కోసం గురువారం భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసిన రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమది ఓబులేసు , రంగనాయకుల స్వామి కమిటీ అధ్యక్షులు రంగారెడ్డి , గ్రామ సర్పంచు గ్రామ పెద్దలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## సీఎం పుట్టినరోజు వేడుకలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రములోని బస్టాండ్ కూడలి లో సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. పుట్టిన రోజు వేడుకల్లో కదిరి వైకాపా నాయ కులు మగ్బూల్ పాల్గొన్నారు. కేకు కోసి సంబరాలు జరుపు కున్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావడం తధ్యం అని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు శ్రీధర్ రెడ్డి, కే శ్రీనవాసులు, నజీర్, నవాజ్, హనుమంతు రెడ్డి, షేక్షావలి, తదితరులు పాల్గొ న్నారు.



# పవర్ ప్లాంట్ కోసం భూములు పరిశీలన

**యాడికి, మేజర్ న్యూస్ :** పవర్ ప్లాంట్ కోసం గురువారం ఏపీ జెన్కో సమస్త కంపెనీ వారు రైతుల భూములను పరిశీలించారు. మండల పరిధిలోని కుందనకోట చింతలపల్లి గ్రామాల్లో ఉన్న పరిసర రైతుల భూములను జెన్కో కంపెనీ అధికారులు రవీందర్ రెడ్డి, ఏడిఏ పైడిరాజు, ఏడిఓ ఆంజనేయులు, స్థానిక తహశీల్దార్ రాజకుమార్, వీఆర్వో రమేష్ చింతలపల్లి లో ఉన్న భూములు పరిశీలించారు. మొత్తం తొమ్మిది వందల ఎకరాలు అవసరమవుతున్నాయి. ఈ పవర్ ప్లాంట్ వల్ల పలువురికి లాభదాయకమని వారు అన్నారు. శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ కూడా జరుగుతుందని అధికారులు తెలిపారు.



## ఘనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు..

**లేపాక్షి మేజర్ న్యూస్:** లేపాక్షి బస్టాండ్ ఆవరణంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు గోపికృష్ణ, థామస్, సిరాజ్, మాధవరెడ్డి, టైలర్ మూర్తి, చోళ సముద్రం నరసింహమూర్తి, మమత, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించాల్సిందే



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమ స్యలు పరిష్క రించాలని కోరుతూ చేపట్టిన సమ్మె పదవ రోజు కు చేరుకుంది. ఈ మేరకు గురువారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నుండి ర్యాలీగా వెళ్లి కాలేజి సర్కిల్లో మారహారం నిర్వ హించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రభు త్వం ఇప్పటికైనా అంగన్వాడీల సమ స్యలు పరిష్కరిం చాలని, వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మబున్నీసా, లక్ష్మీదేవి, శారద, సుజాత, సరోజ, రామలక్ష్మి, రైతు సంఘం జిల్లా నాయకులు సుబ్బిరెడ్డి, సీఐటీయూ నాయ కులు జి.ఎల్. నరసింహులు, జగన్మోహన్, రామ్మోహన్, నారా యణ తదితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల సీఎం జగన్ బర్త్ డే వేడుకలు నిర్వహించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

### భారీ కేక్ కటింగ్‌లు, పలు సేవా కార్యక్రమాల్లో నాయకులు,కార్యకర్తలు

**కొత్తచెరువు మేజర్ న్యూస్ :**



శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల పరిధిలో రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పలుచోట్ల వైసిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కొత్తచెరువు మండల కేంద్రంలో ఉన్న దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి భారీ కేక్ ని కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సత్యమ్మ గుడి సర్కిల్ వద్ద వైసిపి మహిళా నాయకురాలు, కార్యకర్తలు, నాయకులు ఏర్పాటుచేసిన భారీ కేక్ ను కట్ చేసి వేడుక చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన్ మళ్లీ సీఎం అవ్వడం ఖాయమన్నారు. ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి పుట్టపర్తిలో భారీ మెజార్టీతో వైసీపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా ముందుకు సాగండి

### - అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంలో వి.హెచ్.పి.ఎస్. రాష్ట్ర అధికార ప్రతినిధి..పెద్దన్న



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అసహాయులు కాదు..కార్యశూరులు మీరు..గట్టిగా తలుచుకుంటే మీరు సాధించలేనిది ఏది లేదు..ఆత్మవిశ్వాసంతో ముందుకు కదలండి అని విహెచ్ పి ఎస్.రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న వికలాంగులకు పిలుపునిచ్చారు. స్థానిక ఎన్జీఓ హోమ్ లో గురువారం జరిగిన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమానికి ఎం అర్ పి ఎస్.మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వతంత్ర్య కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ వికలాంగులు నిరాశా..నిస్పృహలతో కుంగిపోకుండా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు.మీ లక్ష్య సాధనలో అడ్డంకులు ఎదురైనా...అధికారులు సహకరించకున్నా మీకు తోడుగా...నీడగా మేము ఉన్నామని హామీ ఇచ్చారు. ఎం అర్ పి ఎస్ .వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను ఆయన గుర్తు చేస్తూ సకలాంగులు కూడా తామెందుకు వికలాంగులుగా పుట్టలేదు అని ఈర్ష్య చెందే విధంగా వికలాంగులు అన్ని రంగాలలో ఎదగాలని పిలూనిచ్చారు. వరుస ఆందోళనల ద్వారా మరిన్ని హక్కులను సాధించుకునేందుకు ప్రణాళిక రచించామని అన్నారు..తమ డిమాండ్లలో భాగంగా వికలాంగులకు నెలకు రూ.6 వేలు పింఛను మంజూరు చేయాలి. బడ్జెట్లో ఏడాదికి రూ.2 వేల కోట్లు కేటాంచాలని, ఎలాంటి షూరిటి లేకుండా రూ.5 లక్షలు రుణం మంజూరు చేయాలి.పక్క గృహాలు నిర్మించి...వారికి ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించాలి, ఉద్యోగాలలో 5 శాతం వారికి కేటాయించాలి..భూమిలేని వారికి ఐదెకరాల భూమిని పంపిణీ చేయాలి లాంటి 21 డిమాండ్లతో ఆందోళనలు చేస్తున్నామని, కార్యక్రమాలు విజయవంతం చేసేందుకు అందరూ కలసి రావాలని ఆయన కోరారు.ఉమ్మడి జిల్లాల సమన్వయ కర్త సామ్రాట్ మధు మాట్లాడుతూ వికలాంగులకు ఏ కష్టం..నష్టం వచ్చినా ఎం అర్ పి ఎస్ అండగా ఉండి న్యాయం కోసం పోరాడుతుందని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి అనే మహిళ కళా బృందానికి రూ.1,116 విరాళంగా అందచేసి ప్రోత్సహించారు.కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన వందలాది మంది వికలాంగులతో పాటు. ఉమ్మడి జిల్లాల. అధ్యక్షులు సామ్రాట్ మధు. విహెచ్ పి ఎస్. నాయకులు సాకే సొరప్ప, కురుబ్బ నాగరాజు, శ్రీనివాసులు, రేకులకుంట రామాంజనేయులు, మహిళా నాయకురాలు జయమ్మ. కూ డేరు మండల నాయకులు ఆంజనేయులు సిద్ధప్ప. జగన్నాథ్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే మోడీ లక్ష్యం

**యాడికి, మేజర్ న్యూస్ :**



ప్రజల సంక్షేమమే ప్రధాని నరేంద్రమోడి లక్ష్యం అని, మండల కేంద్రంలోని స్థానిక చెన్న స్వామి ఆలయం వద్ద వికసిత భారత్ సంకల్ప యాత్రను గురువారం మండల అధికారులు, బిజెపి నాయకులు నిర్వహించారు. ఇందులో నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ముఖ్యమని మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రజల కోసమని విశ్వకర్మ కౌసల్య యోజన, ఆయుష్మాన్ భారత్, చంద్రయాన్ 3, మహిళా రిజర్వేషన్ చట్టం నారీశక్తివందన్ స్మార్ట్ సిటీ పథకం, రైల్వే రంగం, విద్యుత్ రంగం, సమగ్ర శిక్ష అభియాన్ వంటి పథకాలు ప్రవేశపెట్టారని వాటి వల్ల మహిళలు ఎంతో ముందంజలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మరియు అధికారులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప మండలంలో ఘనంగా సీఎం వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్ చేసిన మండల వైసిపి నాయకులు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ పుట్టినరోజు వేడుకలను మండల వ్యాప్తంగా వైస్సార్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తమ ప్రియతమ నేత పుట్టినరోజు సందర్భంగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఎంపీపీ పెద్దన్న, మండల కన్వీనర్ మచ్చున్న, జడ్పిటిసి మమతత్రిలోక్ రెడ్డి, అగ్రిబోర్డు చైర్మన్ శ్రీనివాసులు, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ రామాంజనేయులు, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ముందుగా వైస్సార్ సర్కిల్ లో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి వైస్సార్సీపీ నాయకులు, అభిమానుల మధ్య వైయస్సార్ సిపి నాయకులు కేక్ కట్ చేశారు. నాయకులు ఒకరికొకరు కేక ను తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు. ఆయన శాశ్వత సీఎంగా ఉండాలని కోరుకుంటున్నమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, ఎంపీటీసీ ప్రసాద్, వీరుబొమ్మన్న, శంకర్ రెడ్డి, నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, వైస్ సర్పంచి పాతన్న మాజీ సర్పంచ్ రామేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు కరుణాకర్, పూల ప్రసాద్, నాయకులు గోవిందరెడ్డి, చెక్కేతిప్పేస్వామి, తిమ్మారెడ్డి, బాబురెడ్డి, నరసింహారెడ్డి, గాజుల రాము, ప్రసాద్ రెడ్డి, జగన్, నరిగన్న, అనిల్, శిర్పి బాబు, మహేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం పరిశీలన

**తనకల్లు, మేజర్ న్యూస్** : ఆడదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహిం చేందుకు మండల పరిధిలోని కోటపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురు వారం ఆట స్థలాన్ని ఎంపీడీవో పూల నరసింహులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టా త్మకంగా నిర్వహించే ఆడదాం ఆంధ్ర కార్యక్రమానికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అక్కడ అధికారులకు ఆదేశించారు.

# రైతులకు సమర్ధవంతమైన వ్యవసాయ సేవలు అందించాలి

### ఉరవకొండలో వ్యవసాయ డివిజన్ సమీక్ష సమావేశం



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : గ్రామస్థాయి నుంచి రైతులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ సేవలను సమర్థవంతంగా అందించేందుకు తమ వంతు కృషి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారినియు. ఉమామహేశ్వరమ్మ ఆర్బికే సిబ్బందిని కోరారు. గురువారం స్థానిక వీరశైవ కళ్యాణమండపంలో ఉరవకొండ వ్యవసాయ డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం ఏడిఏ పద్మజ అధ్యక్షతన నిర్వహించగా, జిల్లా వ్యవసాయ అధికారిని యు. ఉమామహేశ్వరమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఏఓ మాట్లాడుతూ రైతులు రబీ సీజన్లో సాగుచేసిన పంటల వివరాలను ఈ పంట నమోదు లో నమోదు చేసేందుకు వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆర్బికే సిబ్బందికి సూచించారు. డిసెంబర్ చివరికి ఈ పంట నమోదును పూర్తి చేయాలని, రైతులు ఈ కేవైసీ చేస్తేనే ప్రభుత్వం అమలు చేసే వ్యవసాయ పథకాలకు అర్హత ఉంటుందన్న విషయాన్ని వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. ఫర్టిలైజర్ల అమ్మకాలపై ఆర్బీకేల వారీగా సమీక్షించారు. ఫర్టిలైజర్ బకాయిలు ఉంటే ప్రభుత్వానికి జమ చేయాలని, లేకుంటే సిబ్బందిపై చట్టపరమైన చర్యల కు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతుల నుంచి ఆర్.బి.కెల్లో పిఎం కిసాన్ కొరకు వివరాలను నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవోలు రాకేష్ నాయక్, బాలు నాయక్, వెంకట్ కుమార్, ఉరవకొండ, విడపనకల్, వజ్రకరూర్, గుంటకల్ ఏవోలు శుభకర్, పెన్నయ్య, మధుకర్, కె. స్వాతి, ఏ ఈఓ, డివిజన్ స్థాయి ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**డి హీరేహాల్, మేజర్ న్యూస్** : మండల కేంద్రము నందు జ్యోతిరావుపులే ప్రభుత్వ పాఠశాల నందు ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 51వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజు నాయక్, మండల వైసిపి కన్వీనర్ ఎం వన్నురస్వామి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల, వైసిపి శ్రేణులు కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 239మంది విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు ప్యాడ్స్ లను, ప్రభుత్వం అందజేస్తున్న ట్యాబ్ లను కూడా, పంపిణి చేసి, ఈ సందర్భంగా అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ఆయన శాశ్వత సీఎంగా ఉండాలని కోరుకుంటున్నామని మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా ఆధికారి సన్వర్ భాషా, ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణ స్వామి, సాహిద బేగం, శ్యామ్ సుందర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు బసవరాజు, మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర, గ్రామ సర్పంచ్లు శ్రీనివాసులు రెడ్డి, ఓబులాపురం మల్లికార్జున, లక్ష్మి, కళ్యం నాగరాజు, పరమేశ్వేర, నాగలాపురం హనుమంతరెడ్డి, మల్లికేతి, మల్లికార్జున, ఎంపీటీసీ సభ్యులు, శివలింగ, ఏర్రిస్వామి, గోవింద, మండల వైసిపి సీనియర్ నాయకులు మైనారిటీ రహంతుల్లా, గొల్ల సురేష్, పాటిల్ సందీప్ గౌడ, తొండేవెంకటేశ్, నల్ల బండ్ల వంద్రప్ప, సింగాడి మంజు, ఖాసింపీరా, మల్లప్ప, హిర్దేహల్ జయరాం, వెంకటేశ్ రెడ్డి, ఇమ్రాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఉద్యోగులను...

# అప్కాస్‌లో విలీనం చేయాలి

### కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ స్కీం థర్డ్ పార్టీ ఉద్యోగులను అప్కాస్ లో విలీనం చేసి వర్కర్ల ఈపిఎఫ , ఈ ఎస్ ఐ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జనవరి 6న విజయవాడ కేంద్రంగా రాష్ట్రస్థాయి సమావేశం జరగనున్నట్లు, ఈ సమావేశానికి హాజరై తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డిని కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కె. శ్రీనివాసులు, మల్లికార్జున ఆహ్వానించారు. గురువారం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు ఉరవకొండ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపి డబ్ల్యూ ఎస్ కార్మికులు గత రెండున్నర దశాబ్దాల కాలంగా థర్డ్ పార్టీ గుత్తేదారు కింద పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు చెందిన కార్మికులు పది, ఐటిఐ, ఇంటర్, డిగ్రీ విద్యారత కలిగి వాల్వ్ ఆపరేటర్, పంపు ఆపరేటర్, ఎలక్ట్రీషియన్, కార్యాలయ సిబ్బంది గా విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండు కోట్ల మంది ప్రజలకు నిరంతరం నీటి సరఫరా అందిస్తున్నామని గుర్తు చేశారు. అయితే థర్డ్ పార్టీ గుత్తేదారు కార్మికులకు కనీస వేతనం అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు కనీస వేతనం రూ.18000 వేల నుంచి రూ.21,000లు ఇవ్వాల్సి ఉండగా రూ.6వేల నుంచి రూ.12వేలు మాత్రమే చెల్లిస్తున్నారని, కాంట్రాక్టర్ తన బిల్లులు అయితేనే ఆరు నెలలకు ఒకసారి తమ వేతనాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తమ దయనీయ పరిస్థితిపై దృష్టి సారించి థర్డ్ పార్టీ కాంట్రాక్టుల రద్దు చేసి అప్కోస్ లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించారాని, అదేవిధంగా 15 వేల మంది సి పి డబ్ల్యూ ఎస్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నట్లు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు రామాంజనేయులు, కృష్ణమూర్తి, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## చెవిలో పూలు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపిన అంగన్‌వాడి టీచర్స్ మరియు హెల్పర్స్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : గుంతకల్లు పట్టణంలో 10వ రోజు కొనసాగుతున్న అంగన్ వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ సమ్మె సందర్భంగా జగనన్న చిత్రపటం ముందు చెవిలో పూలు పెట్టుకుని భజన చేస్తూ నిరసన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలకు ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం అమలు చేయాలని, లేదంటే సమ్మె ఆపేదే లేదని భీష్మించారు. సిఐటియు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం 10వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్‌వాడి వర్కర్లు మాట్లాడుతూ ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, అంగన్వాడీలు నాలుగు రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అంగన్వాడీలకు చాలీచాలని వేతనాలు చెల్లించి తమతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రభుత్వ పథకాలు సైతం అమలు చేయకుండా రద్దు చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. అంగన్వాడి సిబ్బందిపై మాత్రం తనిఖీల పేరుతో వేధింపులకు పాల్పడుతున్నారని ఆక్రోషించారు. ప్రభుత్వం అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలకు కనీస వేతనం అమలు చేయాలని, లేదంటే సమ్మె ఉద్ధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఉరవకొండలో ఘనంగా సీఎం వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు



### హాజరై కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, యువనేత ప్రణయ్ రెడ్డి

### ఆకర్షణగా నిలిచిన 51 కేజీల భారీ కేక్

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51 వ పుట్టినరోజు వేడుకలను ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా వైస్సార్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. తమ ప్రియతమ నేత పుట్టినరోజు సందర్భంగా అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఉరవకొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ముందుగా వైస్సార్సీపీ కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైస్సార్ సర్కిల్ లో దివంగత మహానేత వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తదుపరి వైస్సార్సీపీ నాయకులు, అభిమానుల మధ్య మాజీ ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు.నాయకులకు తినిపించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు. ఆయన శాశ్వత సీఎంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి 51 పుట్టినరోజును పురస్కరించుకుని మైనార్టీ విభాగం నాయకులు పామిడి నూర్ ప్రత్యేకంగా 51 కేజీల కేక్ ను తయారు చేయించారు.ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, పార్టీ పంచాయతీ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజ్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేశులు, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, పార్టీ సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, మైనార్టీ నాయకులు ఎం జిలాన్ భాష, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి జగన్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాళ్ మండలం మురడి గ్రామంలో వెలసిన పుణ్య క్షేత్రం శ్రీ మురడి ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మురడి గ్రామం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఆలయ చైర్మన్ పద్మనాభ రెడ్డి, కూన్నూరు మహేష్ బాబు, బెళుగుప్ప ఈశ్వర్ రెడ్డి, పూజలు తధానంతరం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మనాభ రెడ్డి, బాబు ఈశ్వర్ రెడ్డి, మరియు మురడి గ్రామ వాలంటీర్, ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విదార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు



సందర్భంగా మండల కేంద్రం నందు గురువారం కేజీబీవీ పాఠశాల యందు ప్రిన్సిపాల్ లలిత ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ మండల స్థాయి పరీక్ష నిర్వహణ

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలంలో ఉన్నత పాఠశాలలో గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ మండల స్థాయి పరీక్ష నిర్వహించడమైనది. మండల స్థాయిలో 9 జట్లు పాల్గొనడం అయినది. కోడికొండ ఉన్నత పాఠశాల జట్టు స్వాతి, గీత, రామ్ చరణ్ మొదటి స్థానం సాధించారు. ఉన్నత పాఠశాల సోమగట్టకు చెందిన జట్టు అర్చన, రోహిణి, శిరీష రెండవ స్థానం సాధించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారులు పద్మప్రియ, సాల్మన్ రాజ్ మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివేకానందమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించబడును. జన విజ్ఞాన వేదిక చిలమత్తూరు మండల శాఖ అధ్యక్షులు అలీముల్లా, అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగినది.

## డివి.. ఆర్ జూనియర్ కళాశాలలో అన్నదానం

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక డివి మరియు ఆర్ జూనియర్ కళాశాలలో చిలమత్తూరు మండలం జడ్పిటిసి అనూష మరియు వారి మామ నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చాగలేరు సర్పంచ్ జయలలిత, జనార్దన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు బయ్యప్ప శ్రీనివాసులు, బాబు ప్రసాద్ అంజలి, నాగరాజ్ యాదవ్, యువసేన టీం అనిల్, వసీం, మొహమ్మద్ సమీ, నదీమ్ పాల్గొన్నారు.







# సొంతింటి కల సాకారమే సీఎం జగన్ లక్ష్యం

**మూడు వేలమందికి ఇళ్ళు ఇచ్చి ఒక కొత్త ఉరవకొండనే నిర్మిస్తున్నాం**

**చంద్రబాబు మాటలు చెబితే జగన్ చేతల్లో చేసి చూపెడుతున్నాడు**

**జగన్ మహిళలను లక్షాధికారులను చేశాడు**

**డ్వాక్రా రుణమాఫీ పేరుతో ద్రోహం చేసిన వ్యక్తి చంద్రబాబు**

**నాడు దొంగ పట్టాలు ఇచ్చి మోసం చేసిన పయ్యావుల కేశవ్ కు బుద్ధి చెప్పండి**

**మంచి చేస్తున్న జగన్‌ను మరోసారి ఆదరించండి - మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ వై. విశ్వేశ్వరరెడ్డి**

**ఉరవకొండలో 300మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే విశ్వ, హాజరైన యువనేత వై.ప్రణయ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలోని అర్హులైన నిరుపేద మహిళలందరి సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారని ఆ దిశగా ఉరవకొండ నియోజకవర్గంలో కూడా వేలాదిమందికి ఇంటి స్థలం ఇచ్చి ఇళ్ళు కూడా నిర్మిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఉరవకొండ పట్టణంలోని రాయపల్లి లే అవుట్ లో అర్హులైన 300 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేసే కార్యక్రమం గురువారం స్థానిక టవర్ క్లాక్ వద్ద జరిగింది.పట్టాల పంపిణీ కార్యక్రమానికి సర్పంచ్ లలిత అధ్యక్షత వహించగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్ రావు, డిప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీఓ అమృత్ రాజ్, కురుబ, ఎంబిసి డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, పిఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, పట్టణ, రూరల్ సమన్వయకర్త ఓబన్న,పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, యువనేత మాట్లాడుతూ ముందుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా లక్షలాది మందికి ఇళ్ల పట్టాలను అందజేసి దశల వారీగా ఇళ్లను నిర్మించి సీఎం జగన్ మహిళలకు ఆడపడచు కట్నంగా అందిస్తున్నారని కొనియాడారు. ఇళ్ల పట్టాను అందజేసిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరపున రూ.2 లక్షల అందించి ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తామన్నారు. అలాగే వైఎస్సార్ జగనన్న కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలను కల్పించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు.ఇప్పటికే ఉరవకొండ లో అన్ని వసతులతో నిర్మించిన వైఎస్సార్ జగనన్న కాలనీ నిదర్శమన్నారు. ఒక్క ఉరవకొండ పట్టణంలోనే 3 వేలమందికి ఇళ్లపట్టాలు పంపిణీ చేసి ఒక కొత్త ఉరవకొండనే నిర్మిస్తున్నామని చెప్పారు.చంద్రబాబు లాగా మాటలు చెప్పి ఓట్లు వేయించుకునే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి కాదని ఇచ్చిన మాటను చేతల్లో చూపిన నిజమైన నాయకుడని కొనియాడారు. నాడు డ్వాక్రా రుణమాఫీ పేరుతో మహిళలను చంద్రబాబు మోసం చేస్తే ఆ అప్పులను జగన్ కట్టాడని చెప్పారు. మహిళల కుటుంబ అభివృద్ధి కోసం అనేక పతకాలు వారి పేరు మీదే ఇస్తున్నాడని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా 64 లక్షలు పెన్షన్లు ఇస్తున్నాడని, ఆరోగ్యశ్రీ కింద చికిత్సల కోసం 25 లక్షల వరకు పెంచాడని తెలిపారు. చేనేత కార్మికుల కు ఏడాదికి 24 వేలు ఇస్తూ చేయూత ఇస్తున్నాడన్నారు. రాజకీయాలు, కులాలు, మతాలు చూడకుండా ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ 99 శాతం హామీలు నెరవేర్చి నూటికి 87 శాతం మందికి లబ్ది చేకూర్చిన గొప్ప మనసున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. ఇలా ఎన్నో మంచి పనులు చేసిన జగన్ ను ఆదరించాలని మరోసారి ముఖ్యమంత్రి గా చేసుకుని పేద ప్రజల రాజ్యాన్ని తెచ్చుకోవాలని కోరారు. అదే విదంగా నాడు ఓట్ల కోసం 14 సర్వే నంబర్లు వేసి దొంగ పట్టాలు పంపిణీ చేసి మోసం చేసిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కు ఈ సారి ఎన్నికల్లో మహిళలు గట్టిగా బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు.అనంతరం 300 మంది మహిళలకు ఇళ్ల పట్టాలను వారు అందజేశారు.ఎంపీటీసీలు ,వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు,మైనారిటీ, చేనేత విభాగం నేతలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, వెంకటేశులు, వడ్డే ఆంజనేయులు, చిన్న బీమా, మైనార్టీ నాయకులు ఎం జిలాన్ భాష, అంగదాల అంజి, లక్కా ఎర్ర స్వామి, వైకాపా పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మన జన ప్రియనేత ప్రజా సంక్షేమం కోసమే పుట్టిన నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి కుమారుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను చిలమత్తూరు మండలంలో గురువారం వైఎస్సార్ విగ్రహం వద్ద వైసిపి నాయకులు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాగరాజు యాదవ్ ( జడ్పీటీసీ అనూష మామ) సీనియర్ నాయకులు మాజీ కన్వీనర్ లు, బలిజపల్లి రాజారెడ్డి, శెట్టి పల్లి జగన్ మోహన్ రెడ్డి, వైసిపి ఎంపీపీలు బయప్ప, బాబు ప్రసాద్ (అంజలీదేవి), ఎంపీటీసీ లు, సీనియర్ నాయకుడు మాజీ కన్వీనర్ జగన్ మోహన్ రెడ్డి, నాగరాజు స్వామి, కొండప్ప (లక్ష్మీదేవి భర్త), షఫీ (ఇర్షాద్ బేగం భర్త) కో ఆప్షన్ ఖాసీం ఖాన్, సర్పంచ్ లు, జనార్ధన్ రెడ్డి (చాగలేరు జయలలిత భర్త), మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కనిశెట్టిపల్లి నరసింహారెడ్డి, టేకులోడు జబీవుల్లా, వార్డ్ మెంబర్ లు, మున్నార్, అశ్వర్థ్, రౌను, చౌడప్ప, స్టోర్ డీలర్ లు లక్ష్మీపతి రెడ్డి, చౌడప్ప, దాదాపీర్, మునిశంకర్ రెడ్డి, బాబు రెడ్డి, రఫీక్, నంజిరెడ్డి, నాయకులు బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్ అంజినరెడ్డి, శ్రీనివాస్ (వైస్



ఎంపీపీ బయప్ప కుమారుడు) వెంటరాముడు, శివారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, హనుమంతరెడ్డి, మీసాల కిష్టప్ప, కృష్ణారెడ్డి, నబీరసూల్, రామ్మోహన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వాసీం, అంజి అనీల్, షమీ, నదీం, రౌను, ఆన్సర్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళల చిరునవ్వు చూడడమే..
# జగనన్న లక్ష్యం

### - వైఎస్ఆర్సిపి మహిళ రాష్ట్ర కార్యదర్శి దేశాయి భారతి

**అమడగూరు, మేజర్ న్యూస్ :** ప్రతి మహిళ ముఖం లో చిరునవ్వు చూడ డమే జగనన్న లక్ష్యమని వైఎస్ఆ ర్సిపి మహిళ రాష్ట్ర అధ్యక్షులు దేశాయి భారతి పేర్కొన్నారు. గురువారం జననేత, సంక్షేమ పథకాల ప్రదాత, మహిళ పక్షపాతి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండ లంలోని తుమ్మల గ్రామపంచాయతీలో అత్యంతగా నిర్వ హించారు. తొలుత భారీ జన సందోహం మధ్య 51 కేజీల భారీ కేకును కట్ చేశారు. అనంతరం రాష్ట్ర వైఎస్ఆర్సిపి మహిళ అధ్యక్షురాలుగా నియ మించిన దేశాయి భారతిని ప్రజాప్ర తినిధులు, వైఎస్ఆ ర్సిపి నాయకులు, కార్యకర్తలు మండల ప్రజలు ఆధ్వర్యంలో భారతమ్మను దుశ్శా లవతో ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా హాజరైన పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోదరుడు వాసన్న, వైయస్సా ర్సీపి సీనియర్ నాయ కులు దేశాయి నాగేం ద్ర కుమార్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాలని వారు ప్రజలకు పిలుపుని చ్చారు. ఈ కార్యక్ర మంలో జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, దేసాయి సుదర్శన్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, బట్రాజుల సంఘం రాష్ట్ర డైరెక్టర్ మధుసూదన్ రాజు, మండల సచివాలయ కన్వీనర్ జయప్ప, సర్పంచులు ఆదినా రాయణ, ఎంపిటీసీలు సురేందర్ రెడ్డి, నాగరాజు, వైఎస్ ఆర్సిపి నాయకులు ప్రతాప్ రెడ్డి, కొండారెడ్డి, ప్రభాకర, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హై కోర్ట్ ఆర్డర్ అమలులో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకుల రాస్తారోకో

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామ పంచాయతీలో దళితుల ఇళ్లస్థలాల సంబంధించి హైకోర్టు ఆర్డర్ ను అమలు చేయడంలో రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం కురుగుంట గ్రామం వద్ద ప్రధాన రహదారిపై ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిసిఆర్ దాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ రూరల్ మండల తాసిల్దార్ విజయ కుమారి కురుగుంటలో దళితుల దీక్షా శిబిరానికి వచ్చి హై కోర్ట్ ఆర్డర్ ను అమలు చేస్తామని, దళితుల కేటాయించిన స్థలంలో కొందరు ఏర్పాటు చేసిన దిమ్మెలను తొలగిస్తామని హామీ ఇచ్చి గురువారం ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటలైనా స్థలంలోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. ఆర్డీవో ఫోన్ చేసిన పలకడం లేదని దళితుల ఇళ్లస్థలాలపై ఇంత నిర్లక్ష్యం పనికి రాదన్నారు. దళితుల ఇళ్లస్థలాలకు అడ్డుపడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వైసీపీ నాయకులు మాదన్న , అర్జునప్ప , అక్కంపల్లి సర్పంచ్ లింగామయ్య , డా. శీనప్ప పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులకు సహకరిస్తున్న రూరల్ సీఐ రామకృష్ణ , సర్వేర్ ప్రతాప్ రెడ్డిలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నర్సనయనకుంట సూరి ,పెద్ద పప్పూరు ఆది, ఎం ఎస్ పి అధ్యక్షులు కదిరిప్ప ,పామిడి కుమార్, శివయ్య, రెడ్డప్ప, రామాంజి, హనుమంతు జేసీ శేఖర్ మలరాయుడు భూపతి, నాగభూషణం నాగమ్మ, శ్యామలమ్మ, ప్రశాంతి కుమారి, పద్మావతి, బుడేప్ప గంగన్న, తిప్పన్న భూపాల్ రామాంజి ,చిన్న ఓబులేష్ బాణాసి సీను కొండయ్య లింగామయ్య, శంకర్, చిరంజీవి ,చంద్ర, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టకు బండి కిష్టప్ప విరాళం



**రాయదుర్గం టౌన్ న్యూస్ :**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవాసమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆయా సామాజిక వర్గాల వారి మన్ననలు అందుకుంటున్నారు. డి. హీరేహాళ్ మండలం కాదలూరు పెద్ద, తెదేపా నాయకుడు పాటిల్ మోహన్ రెడ్డి తో కలసి ఆ గ్రామ వాల్మీకి కమిటీ సభ్యులు మారెన్న తదితరులు రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో కలుసుకొని విగ్రహ ప్రతిష్టాపన గురించి ఆయనకు వివరించారు. అందుకు సమ్మతించిన ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి. సిద్ధప్ప, ఉపాధ్యక్షులు మనకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ఉప కోశాధికారి పై తోట రఘు సభ్యులతో చర్చించి రూ.10,100,లు విరాళం అందించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నారు. విరాళం అందుకున్న ఆ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ తాము విరాళం అడిగిన వెంటనే కాదనకుండా సహకారం అందించినందుకు ఆయనను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకతీతంగా అన్ని సామాజిక వర్గాల వారికి అడిగిన తక్షణం విరాళం ఇవ్వడం సంతోషకరమని వారు కొనియాడారు. శుభ కార్యాలకే కాకుండా విగ్రహ ప్రతిష్టాపన, ఆలయాల పునరుద్ధరణకు, నూతన ఆలయాల నిర్మాణాలకు, దేవాలయాల్లో సేవా కార్యక్రమాలకు, అన్నసంతర్పణ కార్యక్రమాలకు తనకు తోచినంత సహాయం చేసి చిరునవ్వుతో పంపుతారని ఆయా సామాజిక వర్గాల వారి ఆశీర్వాదం అందుకుంటున్నారని వారు తెలిపారు.

"ఘనంగా జన్మదిన వేడుకలు" సీఐ శేఖర్ జానకి దంపతుల కుమారుడు నిఖిల్ రోషన్ ప్రథమ సంవత్సరం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప ఆయన సతీమణి సరస్వతి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి వందేళ్లు వర్ధిల్లాలి అంటూ మనువడు ని దీవించారు. ఈ జన్మ దిన వేడుకలు అధ్యక్షుల వారి స్వగృహంలో మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి యువత హరీష్ కుమార్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు సిద్ధలింగప్ప, తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భూమిపై ఎలాంటి హక్కు లేకున్నా దౌర్జన్యానికి పాల్పడుతున్నారు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన నల్లమడలోని సర్వే నంబర్ 136 లో కల భూమిపై తమకు సంపూర్ణ హక్కులు ఉన్నప్పటికీ, ప్రత్యర్థులు ఆ భూమిపై ఎలాంటి హక్కులు లేకుండా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని నల్లమాడకు చెందిన అబ్దుల్ రఫీ, ఖాదర భాష, సలాం ఖాన్ తదితరులు పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లమడ మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 136 లో కల 6.01 ఎకరాల భూమిలో తమ కుటుంబ సభ్యులకి దాదాపు 3.31 ఎకరాల భూమికి హక్కులు ఉన్నాయని, ఈ భూమికి సంబంధించి ఎలాంటి హక్కులు, అనుభవం లేని పఠాన్ మోదినమ్మ వర్గీయులు భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూ, దౌర్జన్యం చేస్తున్నారని పేర్కొన్నారు. 1956 పత్రం ప్రకారం మహమ్మద్ ఖాన్, ఆలం ఖాన్ లకు ఈ భూమిపై హక్కు ఆధారాలు ఉన్నాయని, వారి నుంచి 1989లో రబియాబి కి హక్కులు దక్కాయని, 2022లో రబియాబి నుండి కుమారుడు సలాం ఖాన్ పేరుతో రిజిస్ట్రేషన్ జరిగిందని, ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ , ఎలాంటి హక్కు అనుభవం లేని పటాన్ మోదీనమ్మ వర్గీయులైన రుసుము ఆలం వలి, షఫీ, షబ్బీర్ తదితరులు స్థలంలోకి ప్రవేశించి దౌర్జన్యం చేస్తున్నారన్నారు. స్థల వివాదం కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ దౌర్జన్యం చేస్తూ మాపై దాడి దిగుతున్నారని సలాం ఖాన్ పేర్కొన్నారు.పటాన్ మోదీనమ్మ వర్గీయులకు సదరు భూమిపై ఎలాంటి హక్కులు, అనుభవాలు లేకున్నప్పటికీ నకిలీ వంశవృక్షంతో మాకు హక్కు ఉందని పత్రాలు సృష్టించుకున్నారని, అధికార పార్టీ నాయకులు అండతో దౌర్జన్యం చేస్తున్నారని సలాం ఖాన్ పేర్కొన్నారు. ఈ విషయంపై 20వ తేదీ నల్లమడ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశామని సలాం ఖాన్ తెలిపారు. ఈ విషయంలో అధికారులు పూర్తిగా విచారణ జరిపి న్యాయం చేయాలని సలాం ఖాన్ వర్గీయులు మహబూబ్ బాషా, అబ్బాస్ ఖాన్, ఖాదర్ భాషా తదితరులు కోరారు.

## ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రములోని బస్టాండు కూడలిలో వైకాపా మండల కన్వీ నర్ బట్టి హైదర్వలి ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలును ఘనంగా నిర్వహిం చారు. మొదటగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివ్వాలర్పించారు. 20 కేజీల కేకు కట్ చేసి ఒకరికోరు తినిపించు కున్నారు.జై జగన్ అంటూ నినాదాలు చేశారు. పలువురు నాయకులు మాట్లా డుతూ ప్రియతమ ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేదలు బతుకులు మార్చాలన్న ఏ కైక లక్ష్యంతో ముందుకు సాగుతున్నారనీ సీఎం పుట్టినరోజును ప్రతి ఒక్కరూ సొంత కుటుం బ సభ్యుడిలా జరుపు కుంటున్నారని.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలుకంటే ఎక్కువ గా పథకాలను అమలుపరిచి ప్రజలు హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని.76 ఏళ్ల స్వాతంత్ర భారతంలో ఏ ముఖ్య మంత్రి ఇచ్చిన వాగ్దా నాలను అమలు పరిచి నఘనత జగనన్న దని పేర్కొన్నారు .ఇలాంటిముఖ్యమంత్రి ని ప్రజ లందరూ మరోసారీ ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి యందు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంచిపె ట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణ స్వామి, సింగల్ విండో ప్రెసి డెంట్ జయచంద్రా రెడ్డి, అలయ కమిటీ అధ్యక్షులు డీ.భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, యువ నాయకులు సానేహరీ నాథ్ రెడ్డి, సర్పంచ్ యూసుఫ్, రమణా రెడ్డి, జే.ఏ.సి కన్వినర్ రాజశేఖర్, మాజీ సర్పంచ్ నరసింహా రెడ్డి, మాధవ్ రెడ్డి, తనకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగబూషణ, సింగల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి, నజీర్. , బూషణ యాద వ్, .డీ.సూర్య నారాయ ణరెడ్డి, విశ్వనాథ్., హరి, రాజునా యక్ కార్యకర్తలు, నాయ కులు అభిమానులు పాల్గొన్నారు.





## సమగ్ర శిక్ష ఉద్యోగుల
# సమ్మెకు ఏపీటీఎఫ్ మద్దతు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమగ్రశిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె గురువారం అనంత కలెక్టరేట్ వద్ద రెండో రోజు కొనసాగింది. ఈ సమ్మెకు ఏపీటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. నరసింహులు , జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎంపీపీ, ఎంపీడీవో, ఎంఈఓ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ఎనిమిదో తరగతి విద్యార్థులకు వరుసగా రెండో ఏడాది కూడా రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్స్ పంపిణీ చేయడం జరిగింది. పేదింటి పిల్లలు అంతర్జాతీయ వేదికపై తమ సత్తాచాటాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం మేరకు కస్తూర్బా పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అధికారులు నాయకులు మాట్లాడుతూ దాదాపు రూ.17,500కు పైగా మార్కెట్ విలువ గల ఒక్కో ట్యాబ్ రూ.15,500 విలువ గల బైజూస్ కంటెంట్‌తో కలిపి ప్రతి విద్యార్థికీ రూ.33వేల మేర లబ్ధి చేకూరనుంది. ఇప్పుడిచ్చే ట్యాబ్స్‌తో కలిపి రెండేళ్లలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కలిపి ట్యాబ్‌లను ప్రభుత్వం అందించిందనీ. వీటిల్లో ఎనిమిదో తరగతితో పాటు, 9, 10వ తరగతుల బైజూస్ కంటెంట్‌ను కూడా లోడ్ చేయడంతో పాటు ఇంటర్మీడియట్ కంటెంట్ కూడా అప్‌లోడ్ చేసేందుకు వీలుగా ట్యాబ్ సామర్థ్యాన్ని 256 జీబీకి పెంచి అందిస్తున్నారు. ఇక గత ఏడాది విద్యార్థులు, ఉపాధ్యాయులకు ట్యాబ్స్‌ను పంపిణీ చేశారు.

**ఉచిత ట్యాబ్‌లో ఉన్నత కంటెంట్ :** ప్రతి ట్యాబ్‌లోను ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్స్, ఇంగ్లిష్, టోఫెల్ ప్రిపరేషన్‌లో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు జనరేటివ్ ఆర్టిఫీయల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే 'డౌట్ క్లియరెన్స్' అప్లికేషన్ ఉంది. విద్యార్థులు సులభంగా విదేశీ భాషలు నేర్చుకునేందుకు వీలుగా 'డ్యులింగో' యాప్‌ను సైతం ఇన్‌స్టాల్ చేసి, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో సైతం పనిచేసేలా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 4 నుంచి 10వ తరగతి వరకు ఉచితంగా అందిస్తున్న రూ.15,500 విలువైన బైజూస్ కంటెంట్‌ను ఇకపై ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం అందించనున్నారు. తద్వారా 34.3 లక్షల మంది విద్యార్థులకు మేలు జరుగుతుంది

ఈ ట్యాబ్‌ల మెమరీ సామర్థ్యం పెంచడంతో పాటు ట్యాబ్ సంరక్షణకు రగ్డ్ కేస్, టెంపర్డ్ గ్లాస్ వంటి హంగులు సైతం సమకూర్చారనీ, అవాంఛనీయ సైట్లు, యాప్స్‌ను నిరోధించే ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రక్షణతో పాటు మూడేళ్ల వారంటీతో వీటిని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందనీ తెలిపారు. అనంతరం ఎంపీపీ పెద్దన్న, ఎంపీడీవో రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డి,జెడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి కన్వీనర్ మచ్చన్న, కళాశాల ప్రిన్సిపాల్ నాగరత్న బాయి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులువీరు చేతుల మీదుగా 8వ తరగతి విద్యార్థులకు 43 మందికి ట్యాబ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు శివలింగప్ప, శ్రీనివాసులు, వీర బోమన్న, ప్రసాద్, కేశవరెడ్డి, శంకర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి, పాతన్న తిమ్మారెడ్డి, నరిగన్న, మహేష్, కస్తూరిబాయ్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కౌలు గుర్తింపు కార్డు, కేంద్రం ఇస్తున్న డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలి - బిజేపి నాయకులు

**రాయదుర్గం రూరల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండలం బొమ్మక్కపల్లి గ్రామ పంచాయితీ లో రైతులు కౌలుకు భూమిని తీసుకొని అనేక వ్యయ ప్రయాసలోర్చి టమాట పంట పండిస్తే, ఈరోజు రేటు లేదనీ, చాల నష్టపోయామని గ్రామ రైతులైన దొనతిమ్మప్ప తిమ్మప్ప, వన్నూరస్వామి తెలియపరచి చాల భాద పడుతూ వారి ఆ వేధనను వ్యక్త పరిచారు. బీజేపీ రాష్ట్ర కౌలు రైతుల కన్వీనర్ జివి నాయుడు మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు భూ యజమానికి అవగాహన కల్పించి, కౌలు గుర్తింపు కార్డు ఇప్పిన్చాలని, వాస్తవికంగా నమోదు చేసి కేంద్రం ఇస్తున్న డ్రిప్ ఇరిగేషన్ మొదలగు సౌకర్యాలు కల్పించాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి నాయుడు (నాని), కిషన్ మోర్చా సోషియల్ మీడియా కన్వీనర్ వేణు గోపాల్ రాయ్, నమామి గంగా జిల్లా కో కన్వీనర్ బోసుల రవి, రాయదుర్గం రూరల్ అర్బన్ కౌలు రైతుల మండల కన్వీనర్ ఆర్‌పి రాజు, శివ, వన్నూర్ స్వామి, ప్రకాష్, పాల్గొన్నారు.




## ఎయిర్ టెల్ పేమెంట్స్ డెబిట్ కార్డు ప్రారంభం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ వారు గురువారం డెబిట్ కార్డు ని స్థానిక రెండవ పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ సిబ్బంది ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ డెబిట్ కార్డుని ఘనంగా ప్రారంభం చేశారు. ప్రతి ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ కస్టమర్ ఈ యొక్క డెబిట్ కార్డు ని నేరుగా అన్ని ఏటీఎం సెంటర్లలో నగదు ఉపసంహరణ కొరకు ఉపయోగించవచ్చు. అలాగే ఈ కార్డు ని షాపింగ్ ,ఆన్లైన్ లావాదేవీలకు ఉపయోగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది, పేమెంట్ బ్యాంక్ జోనల్ మేనేజర్ మధు గోనెపెల్లి, జోనల్ మేనేజర్ శ్రీకాంత్ బండి, డిస్ట్రిబ్యూటర్స్ రామకృష్ణ, షేక్షావలి అన్వేష్ పాల్గొన్నారు.